ప్రేమతో మాట్లాడు
ఆలోచించి మాట్లాడు
అర్థం చేసుకొని మాట్లాడు
మంచి మాట్లాడు
తెలివిగా మాట్లాడు
నవ్వుతూ మాట్లాడు
మనస్సు విప్పి మాట్లాడు
పూర్తిగా విన్న తరువాత మాట్లాడు
మనస్సు నొప్పించకుండా మాట్లాడు
తక్కువ మాట్లాడు

TGTEL/25/A1132

మానవాళికి

# జనం వార్త


ప్రతి అక్షరం.. జనం కోసం..


'జనం వార్త'
మీ వ్యాపార, ఉద్యోగ, రాజకీయ, వివాహ, జన్మదిన తదితర ప్రకటనల కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889

మేడ్చల్ | సోమవారం | 24.11.2025 | సంపుటి : 1 | సంచిక : 151 | పేజీలు : 8 | వెల : 2/- | ఎడిటర్: దూసరి రవీందర్ గౌడ్

# చిన్న పొరపాటూ జరగొద్దు

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



**గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలి**

**మౌలిక వసతుల కల్పనపై రాజీ పడొద్దు**

**అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

**మీర్‌ఖాన్‌పేటలో ఏర్పాట్ల పరిశీలన**

**డిసెంబర్ 8, 9వ తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు హాజరు కాబోతున్నారని, అందువల్ల భద్రతా పరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఆయన గ్లోబల్ సమ్మిట్ జరిగే కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట సందర్శించారు.**

రంగారెడ్డి, నవంబరు 23 : మధ్యాహ్నం హెలీకాప్టర్‌లో పుట్టపర్తి నుంచి ఫ్యూచర్‌సిటీ చేరుకున్న ఆయన.. అక్కడి నుంచి గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రదేశానికి చేరుకున్నారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. గంటకు పైగా అక్కడ గడిపిన ముఖ్యమంత్రి సమ్మిట్ ఏర్పాట్ల గురించి తెలుసుకుని సలహాలు, సూచనలు ఇచ్చారు. 'సమ్మిట్‌కు ఫారరీచ్యన్– 500 కంపెనీల ప్రతినిధులు హాజరు కాబోతున్న సమయంలో ఏ చిన్న సమస్య కూడా ఉత్పన్నం కావొద్దు. మౌలిక వసతుల కల్పన విషయంలో రాజీ

-మిగతా 2 లో..



# నేడు సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

న్యూఢిల్లీ, నవంబరు 23 : సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)గా సోమవారం జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం చేయనున్నారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టబోతున్న తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించబోతున్నారు. ప్రధాన న్యాయ మూర్తిగా ఉన్న జస్టిస్ బి.ఆర్.గవాయ్ పదవీ కాలం ఆదివారంతో ముగిసింది. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిస్సార్ జిల్లాలో జన్మించారు. 1981లో డిగ్రీ పూర్తి చేశారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్ర పట్టా పొందారు. అదే సంవత్సరం హిస్సార్

-మిగతా 2 లో..



# భద్రతా మండలి సంస్కరణలు తప్పనిసరి

## అవి ఎంతమాత్రం ఐచ్ఛికం కావు

**ఐబీఎస్‌ఏ నేతల సమావేశంలో మోదీ స్పష్టీకరణ**

**అందరికీ అందుబాటులో నూతన సాంకేతికతలు..**

**జీ20 సదస్సులో భారత ప్రధాని**

**ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో సంస్కరణలు తీసుకురావడం ఇక ఎంతమాత్రం ఐచ్ఛికం (ఆప్షన్) కాదని, అది తప్పనిసరి అని భారత ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. కృత్రిమ మేధ సహా అధునాతన సాంకేతికతలు, నవ్యావిష్కరణలు ఆయా దేశాలకే పరిమితం కావడం సబబుకాదని.. అవి ప్రపంచ మానవాళికి అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.**

జొహన్నెస్‌బర్గ్, నవంబరు 23 : దక్షిణాఫ్రికా కాలోని జొహన్నెస్‌బర్గ్‌లో ఆదివారం జరిగిన జీ20 దేశాల శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసంగించారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసాతో చర్చలు జరిపారు. భారత్– బ్రెజిల్– దక్షిణాఫ్రికా (ఐబీఎస్‌ఏ)

-మిగతా 2 లో..



# టిమ్స్ ఆసుపత్రులు ఎప్పుడు పూర్తి చేస్తారు?: హరీశ్‌రావు

హైదరాబాద్: నెల రోజుల్లో టిమ్స్ సనత్‌నగర్ ఆసుపత్రిని ప్రారంభిస్తామని జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా సీఎం ప్రకటించి నెల దాటినా ఇప్పటికీ అతీగతీ లేదని, టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాల పట్ల ప్రచార ఆర్భాటాలు తప్ప పురోగతి కనిపించడం లేదని భారాస మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. టిమ్స్ ఆసుపత్రులను ఎప్పుడు ప్రారంభిస్తారని ఆదివారం ఆయన ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. "ప్రభుత్వ భూములను అమ్ముకోవడంపై

-మిగతా 2 లో..

# రిజర్వేషన్లు ఖరారు

**నేడు ఎన్నికల సంఘానికి జాబితాలు...**

**కొన్ని జిల్లాల్లో గెజిట్ నోటిఫికేషన్ జారీ**

**పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ల జాబితాల ప్రదర్శన**

**పంచాయతీ ఎన్నికలపై హైకోర్టులో నేడు విచారణ**

**ఎన్నికలకు సిద్ధమని తెలపనున్న రాష్ట్ర ప్రభుత్వం, ఎస్ఈసీ**

## పంచాయతీరాజ్ కమిషనరేట్‌కు రిజర్వేషన్ల జాబితాలు



**రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా గత నాలుగు రోజులుగా జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్లను ఖరారు చేశారు. గ్రామపంచాయతీల రిజర్వేషన్ల ప్రక్రియను ఆర్డీవోలు, వార్డు స్థానాలవి ఎంపీడీవోలు పూర్తి చేశారు. ఆదివారం ఈ జాబితాల పునఃపరిశీలన చేపట్టారు. సోమవారం 31 జిల్లాల కలెక్టర్లు ఆయా జిల్లాల్లో రిజర్వు చేసిన, జనరల్ కేటగిరీకి కేటాయించిన స్థానాల జాబితాలను విడుదల చేస్తారు. అనంతరం వాటిని రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టరేట్‌కు పంపిస్తారు. అన్ని జిల్లాల గెజిట్లతో కూడిన సమాచారాన్ని ఎన్నికల సంఘానికి పంచాయతీరాజ్‌శాఖ నివేదిస్తుంది. దీంతో పాటు రిజర్వేషన్ల గెజిట్ నోటిఫికేషన్ల జారీతో పాటు ఎన్నికల సన్నద్ధతపై హైకోర్టుకు సమాచారం ఇవ్వనుంది. ఆదివారం అడ్వొకేట్ జనరల్‌తో ఉన్నతాధికారులు సమావేశమై సన్నద్ధతపై నివేదిక ఇచ్చారు.**

హైదరాబాద్, నవంబరు 23 : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన రిజర్వేషన్ల కసరత్తును కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు (డీపీఓలు) పూర్తి చేశారు. జిల్లాల్లోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్, మహిళలకు కేటాయించిన స్థానాల వివరాలను ప్రకటించారు. రిజర్వేషన్ల వివరాలను ఆయా మండల

-మిగతా 2 లో..



# జీవో 46 రద్దు చేయాలి

**భగ్గుమన్న బీసీ సంఘాలు**

**ఆర్.కృష్ణయ్య, జాజుల నేతృత్వంలో ధర్నాలు**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 నుంచి 22 శాతానికి తగ్గిస్తూ జారీ చేసిన జీవో 46ను వెంటనే రద్దు చేయాలని, ఈ జీవో బీసీలకు రాజకీయ సమాధి కట్టిందని బీసీ ఐకాస చైర్మన్లు ఎంపీ ఆర్.కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్‌గౌడ్‌లు మండిపడ్డారు.**

హైదరాబాద్, నవంబరు 23 : జీవో 9పై హైకోర్టులో విచారణ జరుగుతుండగానే రిజర్వేషన్లను తగ్గిస్తూ కొత్తగా జీవోను జారీ చేయడం దుర్మార్గమని వారిద్దరూ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా, జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వీరి నేతృత్వంలో వేర్వేరుగా ఆదివారం హైదరాబాద్‌లోని అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తా, అలీకేఫ్ చౌరస్తాలోని మహాత్మా జ్యోతిరావు ఫులే

-మిగతా 2 లో..

# పకడ్బందీగా ఐబొమ్మ డేటా

**సర్వర్ లేదు..క్లౌడ్ సర్వీసే..**

**ప్రహ్లాద్‌కుమార్ పేరుతో పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు**

**మెయిల్ ఐడీల ఆధారంగా గుర్తించిన సైబర్ పోలీసులు**

**నేటితో ముగియనున్న రవి కస్టడీ**




**'ఐబొమ్మ'నిర్వాహకుడు రవి పోలీసు కస్టడీ సోమవారంతో ముగియనుంది. ఇతడిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం నుంచి విచారిస్తున్నారు. పైరసీతో పాటు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌కు సహకరించాడన్నది ఇతడిపై ఉన్న ప్రధాన ఆరోపణలు.**

హైదరాబాద్, నవంబరు 23 : కాగా ఈ మొత్తం వ్యవహారంలో రవి వెనుక ఎవరైనా ఉన్నారా? అనే కోణంతో పాటు 'ఐబొమ్మ', సంబంధిత సైట్ల సర్వర్లపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో కొన్ని కీలక అంశాలు

-మిగతా 2 లో..

## ఫిరాయింపు వారికే

# గుర్తింపు ఇస్తున్నారు

**అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను పట్టించుకోవడం లేదు**

**మా లాంటి వాళ్లను సీఎం రేవంత్ వదిలేస్తున్నారు**

**మాజీ మంత్రి జీవన్‌రెడ్డి వ్యాఖ్యలు**



జగిత్యాల, నవంబరు 23 : తమ ముఖ్యమంత్రి అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను పట్టించుకోవడం లేదంటూ పార్టీ నేత, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కేవలం పార్టీ ఫిరాయింపు వారికే గుర్తింపు ఇస్తున్నారని చురకలు అంటించారు. జగిత్యాల

-మిగతా 2 లో..



**అమెరికా వీసా రాకపోవడంతో మనస్తాపం..**

# యువ వైద్యురాలి ఆత్మహత్య

# 'సరిహద్దులు మారొచ్చు.. సింధ్ మళ్లీ భారత్‌లో కలవొచ్చు'

## రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నవంబరు 23 :** పాకిస్థాన్‌లోని 'సింధ్' ప్రాంతం విషయంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాంతం నేడు భారత్‌లో భాగం కాకపోయినా.. ఇక్కడి నాగరిక వారసత్వంతో ఇప్పటికీ ముడిపడి ఉందన్నారు. సరిహద్దులు మారొచ్చని, 1947లో దేశ విభజన అనంతరం పాక్‌లో భాగమైన సింధ్.. భవిష్యత్తులో తిరిగి భారత్‌లో కలవొచ్చని వ్యాఖ్యానించారు. దిల్లీలో సింధీ సమాజం కార్యక్రమంలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. "సింధీ హిందువులు.. ముఖ్యంగా తన తరం వారు సింధ్‌ను భారత్ నుంచి వేరుచేయడాన్ని ఇప్పటికీ అంగీకరించలేదని భాజపా అగ్రనేత ఎల్‌కే ఆడ్వాణీ తన ఓ పుస్తకంలో రాశారు. కేవలం సింధ్‌లోనే కాదు.. భారత్‌వ్యాప్తంగా హిందువులు సింధు నదిని పవిత్రంగా భావించేవారు. నేడు ఆ ప్రాంతం భారత్ భాగం కాకపోవచ్చు. కానీ.. నాగరికత ప్రకారం ఎల్లప్పుడూ మన దేశంలో భాగంగా ఉంటుంది. ఇక భూమి విషయానికొస్తే.. సరిహద్దులు మారొచ్చు. ఎవరికి తెలుసు.. భవిష్యత్తులో సింధ్ మళ్లీ మన దేశంలో కలవొచ్చు. సింధీ ప్రజలు ఎక్కడున్నా.. ఎల్లప్పుడూ మనవాళ్లే" అని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. గతంలో పీవోకే ప్రజలూ మనవాళ్లేనని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అక్కడున్న వారికి భారత్‌తో దృఢమైన సంబంధాలు న్నాయని తెలిపారు. ఈ ప్రాంతం దానంతట అదే తిరిగి వస్తుందని వ్యాఖ్యానిం చారు. పీవోకేవాసులు భారత్‌లో కలిసేందుకు ముందుకు రావాలని కూడా ఓ సందర్భంలో పిలుపునిచ్చారు. పాకిస్థాన్ మాదిరి తాము వారిని విదేశీయుల్లా కాకుండా సొంత మనుషుల్లా పరిగణిస్తున్నామని తెలిపారు.



# రూ.380 కోట్లతో టెంపుల్ కారిడార్

- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్
- పదెకరాల భూమిని పాఠశాలకు విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటన

**జగిత్యాల, నవంబరు 23 :** జగిత్యాల జిల్లా ధర్మపురి నుంచి బాసర వరకు టెంపుల్ కారిడార్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.380 కోట్లు మంజూరు చేసినట్లు పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ రహదారి ధర్మపురి నుంచి కొండగట్టు, వేములవాడ, రహత్‌నగర్, భీమ్‌గల్‌లోని లింబాద్రిగుట్టను కలుపుతూ బాసర వరకు ఉంటుందన్నారు. తాను పంపిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి.. నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు మహేశ్‌కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఆయన ఆదివారం తన స్వగ్రామం నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం రహత్‌నగర్‌లో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో రూ.50 లక్షలతో నిర్మించనున్న దుర్గాదేవి ఆలయానికి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు పదెకరాలు, విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎకరం తన సొంత భూమిని విరాళంగా అందిస్తానని ప్రకటించారు. తన బాల్యంలోని తీపిగుర్తులను ఎప్పటికీ మరిచిపోలేనని, తల్లిదండ్రులు చేసిన సేవల వల్లే తాను పీసీసీ అధ్యక్షుడి స్థాయికి వచ్చానని తెలిపారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు ఈరవత్రి అనిల్, మోహన్‌రెడ్డి, అన్వేశ్‌రెడ్డి, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జులు ముత్యాల సునీల్‌రెడ్డి, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆధునిక గురుకులాలకు 'సర్వేల్' ఓ దిక్సూచి

## సీఎస్ కె.రామకృష్ణారావు

**భువనగిరి, నవంబరు 23 :** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించాలని పీవీ నర్సింహారావు సీఎంగా ఉన్నప్పుడు గురుకుల విద్యాలయాల ఏర్పాటుకు నాంది పలికారని, ఆధునిక గురుకుల పాఠశాలల ఏర్పాటుకు ఆయన స్థాపించిన సర్వేల్ గురుకులం ఓ దిక్సూచిగా నిలుస్తుందని సీఎస్ కె.రామకృష్ణారావు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేల్ గురుకుల విద్యాలయంలో పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, భూదానోద్యమ నాయకుడు, సర్వేల్ విద్యాలయం స్థలదాత మద్ది నారాయణరెడ్డిల కాంస్య విగ్రహాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డిలతో కలిసి సీఎస్ ప్రారంభించారు. అనంతరం రామకృష్ణారావు మాట్లాడుతూ.. పీవీ నరసింహారావు స్థాపించిన గురుకులంలోనే తాను చదువుకుని ఈ స్థాయిలో ఉన్నానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభిస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు, పీవీ ప్రభాకర్‌రావు, గురుకుల సెక్రటరీ రమణకుమార్, డీఈవో సత్యనారాయణ, అలుమ్నీ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ప్రధానాచార్యులు శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంపై ఏఐ ప్రభావం అపారం

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్

**హైదరాబాద్, నవంబరు 23 :** వైద్య రంగంపై కృత్రిమ మేధ(ఏఐ) ప్రభావం అపారంగా ఉంటోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ తెలిపారు. కామన్‌వెల్త్ మెడికల్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కామన్‌వెల్త్ ఏఐ గ్లోబల్ సమిట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అధిక కచ్చితత్వంతో వ్యాధుల గుర్తింపు, రోగులకు అందించే సేవల్లో ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని పేర్కొన్నారు. దాంతో అనేక సానుకూల ఫలితాలున్నా... డేటా గోప్యత, నైతికత, బాధ్యత వంటి అంశాల్లో జాగ్రత్తలు తీసుకోకపోతే సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. మానవ మేధస్సుకు ఏఐ ప్రత్యామ్నాయం కాకపోయినా... మానవ నిర్ణయాలకు సహాయకారిగా నిలుస్తోందన్నారు. కృత్రిమ మేధను ఉపయోగించుకుని వైద్యులు తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు మరింత మెరుగ్గా సేవలందించవచ్చని పేర్కొన్నారు. ఏఐ ఆధారిత వైద్య పరికరాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా నియంత్రణ సంస్థలు మార్గదర్శకాలు రూపొందిస్తున్నాయని తెలిపారు. తమ కుటుంబంలో అనేక మంది వైద్యులు ఉన్నారని, అందుకే వైద్యులతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని జస్టిస్ భుయాన్ పేర్కొన్నారు. సమిట్ ముగింపు సందర్భంగా పలువురు వైద్యులకు ఫెలోషిప్‌లు ప్రదానం చేశారు.

# రిజర్వేషన్లు ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయాల్లో అందుబాటులో ఉంచనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని పంచాయతీరాజ్‌శాఖ జారీ చేసిన జీవో 46లోని మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే కొన్నిచోట్ల గ్రామాలవారీగా జాబితాలు ప్రకటించగా మరికొన్ని చోట్ల ప్రకటనకు రంగం సిద్ధమైంది. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించి జిల్లాలవారీగా ఖరారైన రిజర్వేషన్ల జాబితాలు హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనరేట్‌లో అందజేస్తున్నారు. డీపీఓలు స్వయంగా వచ్చి సీల్డ్‌కవర్లో రిజర్వేషన్ల జాబితాలను అప్పగిస్తున్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల నుంచి రిజర్వేషన్ల జాబితాలు చేరగా మరికొన్ని జిల్లాల నుంచి సోమవారం అందనున్నాయి. అన్ని జిల్లాల నుంచి జాబితాలు వచ్చాక వాటిని పరిశీలించి రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) పీఆర్‌అధికారులు నేడు అందజేయనున్నారు. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే కలెక్టర్లు రిజర్వేషన్లకు సంబంధించి గెజిట్‌నోటిఫికేషన్లు జారీ చేశారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన కేసు సోమవారం హైకోర్టులో విచారణకు రానున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని, పంచాయతీల్లో 50 శాతం రిజర్వేషన్లు ఖరారు చేసి జీవోలు కూడా ఇచ్చామని హైకోర్టుకు పీఆర్, ఆర్డీశాఖ వివరించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు కసరత్తు పూర్తి చేశామని తెలియజేయనుంది.

### తేలిన ఓటర్ల లెక్క

రాష్ట్రంలో గ్రామీణ ఓటర్ల లెక్క కూడా తేలింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో 1,67,03,173 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుష ఓటర్లు 81,65,899 మంది, మహిళా ఓటర్లు 85,36,770 మంది ఉండగా ఇతరులు 504 మంది ఉన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలవారీగా వార్డుల విభజన, ఓటర్ల తుది జాబితాను అధికారులు విడుదల చేశారు. ఓటర్ల జాబితాలో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. ఓటర్ల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి అధికారులు పరిష్కరించారు. ఆదివారం గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో ఫొటోలతో కూడిన తుది ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 1,12,474 పోలింగ్‌స్టేషన్లు, 15,522 పోలింగ్‌ప్రాంతాలను గుర్తించారు. రాష్ట్రంలో 565 మండలాల్లోని 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు వెబ్ కాస్టింగ్‌కు అధిక ప్రాధాన్యమివ్వనుంది. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో నిఘా ఉంచేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు, లైవ్ వెబ్ కాస్టింగ్ నిర్వహణ కోసం జిల్లాలవారీగా టెండర్లు ఆహ్వానించింది. ఈ మేరకు జిల్లాలవారీగా నోటిఫికేషన్లు జారీ చేసింది. జిల్లాలవారీగా వెబ్‌కాస్టింగ్‌సెంటర్ల వివరాలు కూడా పీఆర్‌కమిషనరేట్‌కు చేరినట్లు తెలిసింది.

# భద్రతా మండలి సంస్కరణలు తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

నేతల శిఖరాగ్ర సదస్సునుద్దేశించి మాట్లాడారు. ఈ మూడింటిలో వివిధ అంశాలను ప్రస్తావించారు. మూడు దేశాల మధ్య భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడానికి జాతీయ భద్రతా సలహాదారుల (ఎన్ఎస్ఏ) స్థాయి సమావేశాన్ని వ్యవస్థాగతం చేయాలని చెప్పారు. "ఉగ్రవాదంపై పోరాటంలో సమన్వయంతో ముందుకు సాగాలి. దీనిలో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు. మనిషి కేంద్రంగా జరిగే అభివృద్ధిలో సాంకేతికతకు కీలక పాత్ర ఉంది. భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా మధ్య యూపీఐ, కొవిన్ వంటి సాంకేతిక చొరవలను, సైబర్ భద్రతను పంచుకోవడానికి ఏర్పాటు చేయాలి. వాతావరణ మార్పుల్ని తట్టుకుని నిలిచే వ్యవసాయానికి కూడా ఐబీఎస్ఏ సహాయ హస్తం అందించాలి. ఐబీఎస్ఏ అనేది కేవలం మూడు దేశాల కూటమి కాదు.. మూడు ఖండాలను కలుపుతున్న ముఖ్యమైన వేదిక. ప్రజలు కేంద్రంగా నిలిచేలా విశ్వసనీయ, సురక్షిత ఏఐ నిబంధనల రూపకల్పనకు ఈ కూటమి తనవంతు చేయూత అందించగలదు. దక్షిణార్ధగోళ దేశాల గొంతును, ఆకాంక్షల్ని బలోపేతం చేయడానికి మనం హృదయపూర్వకంగా కట్టుబడి ఉన్నాం" అని మోదీ చెప్పారు. ఏఐ దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలని, డీప్‌ఫేక్, ఉగ్రచర్యలకు దానిని వాడుకోవడాన్ని నిలువరించాలని పిలుపునిచ్చారు. ఏఐని నేటి ఉద్యోగాలుగా కాకుండా రేపటి సామర్థ్యాలుగా చూడాలన్నారు. జపాన్ ప్రధాని సనాయె తకాయిచి, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, కెనడా ప్రధాని మార్క్ కార్నే, జమైకా ప్రధాని ఆండ్రూ హెల్నెస్, నెదర్లాండ్స్ ప్రధాని డిక్ స్కోఫ్‌లతో మోదీ చర్చలు జరిపారు. రక్షణ రంగంలో సహకార విస్తృతి గురించి కార్నేతో చర్చించినట్లు ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు. భారత్‌కు రావాల్సిందిగా ఆహ్వానించినట్లు చెప్పారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టలీనా జార్జీవాతోనూ ఆయన సమావేశమయ్యారు. ఆదివారం రాత్రి దిల్లీకి బయల్దేరారు.

# పకడ్బందీగా 'ఐబొమ్మ' డేటా




(మొదటిపేజీ తరువాయి)

గుర్తించారు. ఇతర పైరసీ వెబ్‌సైట్లు, ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ఆధారంగా చేసుకుని స్క్రీన్ రికార్డింగ్ ద్వారా ఆరేళ్లల్లో 21 వేల సినిమాలు సేకరించి వెబ్‌సైట్లలో ఉంచిన రవి.. దీనికి సంబంధించి ప్రత్యేకంగా సర్వర్ ఏదీ ఏర్పాటు చేయలేదని పోలీసులు గుర్తించారు. క్లౌడ్ సర్వీస్ సేవలను సర్వర్‌గా వినియోగించుకున్నాడని తేల్చారు. బ్యాకప్ కోసం మరో క్లౌడ్ సర్వీస్‌ను వాడినట్లు గుర్తించారు.

### వెబ్ డిజైనర్‌గా చెప్పుకుంటూ..

మూసాపేటలోని అపార్ట్‌మెంట్‌లో నివసించినప్పుడు అతి తక్కువ మందితోనే సంప్రదింపులు జరిపేవాడు. తన గురించిన వివరాలు పెద్దగా వెల్లడించకుండా.. వెబ్ డిజైనింగ్ సంస్థలో పని చేస్తున్నానని, వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో సేవలు అందిస్తుంటానని చెప్పాడు. వెబ్ డిజైనింగ్ కోసమే తరచూ ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాలకు వెళ్లివస్తుంటానంటూ చెప్పేవాడు. రవి కొన్నేళ్ల క్రితం మహారాష్ట్ర చిరునామాతో, తన ఫొటోను వినియోగించి పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు తీసుకున్నాడు. ఇందులో తన పేరును ప్రహ్లాద్‌కుమార్ వెల్లెలగా పేర్కొన్నాడు.

### అందరి దృష్టినీ ఆకర్షించేందుకే..

తన ఈ-మెయిల్ ఐడీలకు సంబంధించిన పాస్‌వర్డ్స్ చెప్పడానికి రవి నిరాకరించాడు. దీంతో ఎథికల్ హ్యాకర్ల సాయంతో వాటిని ఓపెన్ చేసిన పోలీసులు ఈ సర్వర్‌తో పాటు బ్యాకప్‌కు సంబంధించిన పూర్తి వివరాలు గుర్తించారు. ఓ నటుడితోపాటు తెలుగు పరిశ్రమకు సవాల్ చేయడం వెనుక ఆంతర్యం పైనా పోలీసులు ప్రశ్నించారు. తన వెబ్‌సైట్ మరికొందరి దృష్టికి వెళ్లేలా చేయాలనే ఆ పని చేసినట్లు రవి బయటపెట్టాడు. ఇటీవల కాలంలో ఐబొమ్మ వన్‌తో పాటు మరో పేరుతో తెరపైకి వచ్చిన వెబ్‌సైట్లకు, రవికి ఎలాంటి సంబంధం లేదని తేలింది. ఈ రెండు ఓపెన్ చేసిన వారిని గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకోవడానికి గాలిస్తున్నారు. రవిని దర్యాప్తు అధికారులు సోమవారం ఉస్మానియా ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటారు. రవిపై సైబర్ క్రైమ్ ఠాణాలో మరో నాలుగు కేసులు ఉన్నాయి. వీటికి సంబంధించి ప్రిజనర్స్ ట్రాన్సిట్ వారెంట్ ద్వారా అరెస్టు చేసి, కస్టడీలోకి తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. రవి నెట్‌వర్క్‌లో మరె వరూ లేరని స్పష్టం కావడంతో అతడి ఆర్థిక లావాదేవీలపై దృష్టి పెట్టి ముందుకు వెళ్లనున్నారు. 25 బ్యాంకు ఖాతాలు ఉండటంతో పాటు బిట్ కాయిన్ల రూపంలోనూ భారీ లావాదేవీలు నిర్వహించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# సన్మార్గం చూపిన దైవస్వరూపం సత్యసాయి

## బాబా శత జయంత్యుత్సవాల్లో మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, నవంబరు 23 :** ఆధ్యాత్మిక బోధనలతో కోట్ల మందిని ప్రభావితం చేసి సన్మార్గం వైపు నడిపించిన సత్యసాయి బాబా మానవుడిగా దర్శనమిచ్చిన దైవస్వరూపమని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం, సత్యసాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. 'ప్రేమ, వాత్సల్యంతో సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తే దైవత్వం సిద్ధిస్తుందని సత్యసాయి ప్రబోధించారు. ఎవరి గురించి ఎవరూ ఆలోచించే సమయం, తీరిక లేని రోజుల్లో మనమంతా జీవిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో సత్యసాయి బాబా బోధనలు, ఆయన జీవితచరిత్రను పరిచయం చేస్తే నేటితరం స్ఫూర్తి పొంది సన్మార్గం వైపు వెళ్తారు. యువత ఫోన్లలో రీల్స్ చూస్తూ సమయాన్ని వృథా చేయొద్దు. అవే సామాజిక మాధ్యమాల్లో సత్యసాయి బాబా బోధనలను తెలుసుకుంటే గొప్ప పౌరులుగా ఎదగొచ్చు' అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ.. చిన్నవయసులోనే ఆధ్యాత్మిక పథంలో నడిచిన సత్యసాయి ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేశారన్నారు. బాబా భౌతికంగా మనల్ని విడిచిపెట్టినా ఆయన సేవలు, బోధనలు స్ఫూర్తిని నింపుతూ ముందుకు నడిపిస్తాయన్నారు. విశ్రాంత



డీజీపీ హెచ్.జె.దొర అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ప్రభుత్వ మాజీ సలహాదారు డా.కె.వి.రమణాచారి, కనీస వేతనాల సలహా మండలి బోర్డు ఛైర్మన్ జనక్‌ప్రసాద్, తెలంగాణ భాషా, సాంస్కృతికశాఖ సంచాలకుడు డా.ఏనుగు నరసింహారెడ్డి, పెద్దసంఖ్యలో సత్యసాయి భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన భక్తి సంకీర్తనలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# నేడు సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కోర్టులో న్యాయవాదిగా సాధన ప్రారంభించారు. 1985లో పంజాబ్, హరియాణా హైకోర్టుకు మారారు. 2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రెండు దశాబ్దాలుగా వివిధ ధర్మాసనాల్లో పని చేసిన జస్టిస్ సూర్యకాంత్ పలు కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దు, బిహార్ ఓటర్ల జాబితా సవరణ, పెగాసస్ కేసు సహా పలు కీలక తీర్పుల్లో ఆయన భాగం పంచుకున్నారు. సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ కార్యక్రమానికి నేపాల్, భూటాన్, శ్రీలంక, మారిషస్, కెన్యా, మలేసియాల నుంచి దాదాపు 15 మంది విదేశీ ప్రతినిధుల బృందాలు, వారి కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు.

# జీవోను 46 రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

విగ్రహం వద్ద, బషీర్‌బాగ్‌లోని బాబూజగ్జీవన్‌రామ్ చౌరస్తాలో ధర్నా చేశారు. జీవో ప్రతులను దహనం చేశారు. 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ నెల 25, డిసెంబరు చివరివారం, జనవరిలో 130 బీసీ కులాలు, 40 ఉద్యోగ, యువజన, విద్యార్థి, మహిళ తదితర సంఘాలతో కార్యాచరణ సమావేశం ఉంటుందని కృష్ణయ్య తెలిపారు. డిసెంబరులో బీసీల చైతన్య రథ యాత్ర, నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో జాతీయ నేతలతో బీసీల రణగర్జన నిర్వహిస్తున్నట్లు జాజుల ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమాల్లో పలువురు బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఫిరాయింపు వారికే గుర్తింపు ఇస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా నూతన డీసీసీ అధ్యక్షుడు నందయ్యకు తన ఇంట్లో సన్మాన కార్యక్రమానికి హాజరైన జీవన్‌రెడ్డి.. ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై మండిపడ్డారు. 'లక్ష్మణ్ అన్నకు కోపం వచ్చినా సరే.. కానీ, మా పోటీ పక్కవాళ్లతో కాదు.. ముఖ్యమంత్రి స్థాయి నాయకులతోనే. కాంగ్రెస్ కన్నతల్లి లాంటి పార్టీ. తన బిడ్డలను కాపాడుకుంటుంది. కానీ మా లాంటి వాళ్లను సీఎం రేవంత్ పట్టించుకోవడం లేదు. అసలైన కాంగ్రెస్‌కు కార్యకర్తలను వదిలేస్తున్నారు.. ఫిరాయింపు వారికి గుర్తింపు ఇస్తున్నారు. జగిత్యాలకు ఎమ్మెల్యే సంజయ్ చేసేందేమీ లేదు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి సంజయ్ ఏం చేశారు?' అని ధ్వజమెత్తారు.

# చిన్న పొరపాటూ జరగొద్దు

పడొద్దు. మూసీ ప్రక్షాళనలో భాగంగా శుభ్రం చేసిన నీటిని ఫ్యూచర్ సిటీ అవసరాలకు తరలించే ఏర్పాట్లు చేయాలి..'అని ఆదేశించారు. మీర్‌ఖాన్‌పేట నుంచి సమీపంలోని స్కిల్స్ యూనివర్సిటీకి చేరుకున్న సీఎం.. అక్కడ కొనసాగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఏఫ్‌సీడీఓ కార్యాలయం నిర్మాణ పనులు పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేయాలని కోరారు. మీడియా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, గుర్తింపు కార్డులు లేని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దని పోలీసులకు సూచించారు. ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి తదితర నేతలు, కలెక్టర్ నారాయణరెడ్డి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# ప్రైవేట్ ఫైనాన్స్ నిర్వాహకుల ఒత్తిడి
# మహిళ ఆత్మహత్య

**మెదక్ :** ఇంటిపై తీసుకున్న రుణం చెల్లించాలని ప్రైవేట్ బ్యాంకు, ఫైనాన్స్ నిర్వాహకులు ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురైన ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్‌లో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై శివానందం వివరాల ప్రకారం.. ఎనరెల్లి కృష్ణ-వరలక్ష్మి(35) దంపతులు. కృష్ణ కూలి పనులు చేస్తుండగా.. వరలక్ష్మి పట్టణంలోని వస్త్రదుకాణంలో పనిచేస్తున్నారు. కొన్నినెలల క్రితం వారు ఇంటిపై ఓ ప్రైవేటు బ్యాంకులో, ఇతర ఫైనాన్స్ కంపెనీలో సైతం రుణం తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో గడువులోపు వాయిదాలు కట్టడం లేదు. ఆదివారం ఉదయం బ్యాంకు, ఫైనాన్స్ నిర్వాహకులు ఇంటికి వచ్చి బకాయిలు పూర్తిగా చెల్లించాల్సిందేనని, లేదంటే నోటీసులిచ్చి ఇంటిని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. మనస్తాపానికి గురైన వరలక్ష్మి తూప్రాన్ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. భర్త ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా కౌకుంట్ల రాహుల్ రెడ్డి భూమికల వివాహా వార్షికోత్సవం

- శివగంగ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దంపతులు
- అభినందించిన నాయకులు, మిత్రులు

**నాగారం, నవంబర్ 23 (జనంవార్త) :** నాగారం మున్సిపల్ బిజెపి యువజన నాయకులు కౌకుంట్ల రాహుల్ రెడ్డి భూమిక పెళ్లిరోజు వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కౌకుట్ల భూమిక రాహుల్ రెడ్డి పుణ్య దంపతులు మహేశ్వరంలోని శివగంగా దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ పరమేశ్వరుని ఆశీస్సులు పెద్దల దయతో 8 వసంతాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 9వ వసంతంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు, స్నేహితులు, రక్త సంబందులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకులు కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



## అతి త్వరలో కెనడా పౌరసత్వ నిబంధనల్లో మార్పులు..

**కెనడా :** కెనడా పౌరసత్వం కోసం ఎదురు చూస్తున్న వారికి మరికొన్నాళ్లలో ఓ సానుకూల కబురు వెలువడనుంది. ఆ దేశం అతి త్వరలోనే పౌరసత్వ నిబంధనలు సవరించనుంది. ఈ మేరకు సిటిజన్‌షిప్ యాక్ట్‌ను సవరిస్తూ బిల్–సీ3కు రాజు నుంచి ఆమోదముద్ర లభించింది. దీంతో అతి త్వరలోనే ఈ నిబంధనలు అమల్లోకి రానున్నారు. ఈ నేపథ్యంలో ఫెడరల్ గవర్నమెంట్ తేదీలను ప్రకటించనుంది. ఇప్పటికే ఆ దేశంలో చర్చనీయాంశంగా ఉన్న సెకండ్ జనరేషన్ కటాఫ్‌లోని సమస్యలను పరిష్కరించింది. గతంలో ఉన్న నిబంధన విదేశాల్లో జన్మించిన కెనడా వాసులకు ఆటోమేటిక్‌గా పౌరసత్వం సంక్రమించకుండా అడ్డుకునేది. దీంతో ఇలా నష్టపోయిన వారితో ఆ దేశంలో 'లాస్ట్ కెనెడీయన్స్' పేరిట గ్రూప్ కూడా ఏర్పడింది. వాస్తవానికి 2009లో తెచ్చిన పరిమితి ప్రకారం విదేశాల్లో జన్మించిన పిల్లల తల్లిదండ్రుల్లో కనీసం ఒకరైనా కెనడాలో పుట్టడమో.. కన్నుమూయడమో జరిగిన వారికే పౌరసత్వాన్ని పరిమితం చేసింది. కానీ, ఒంటారియో న్యాయస్థానం ఈ నిబంధన రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. దీనిని ప్రభుత్వం కూడా అంగీకరించి.. అప్పీల్‌కు వెళ్లలేదు. తాజాగా తెచ్చిన బిల్ సీ–3 ప్రకారం పాత నిబంధన ప్రకారం పౌరసత్వం కోల్పోయిన వారందరికీ ఇప్పుడు ఇవ్వనున్నారు. దీని ప్రకారం కెనడా బయట జన్మించిన తల్లిదండ్రులు పిల్లలను కనడానికి లేదా దత్తత తీసుకోవడానికి ముందు కనీసం 1,095 రోజులు దేశంలోనే ఉన్నట్లు నిరూపించుకోవాలి. యూకే, అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో పౌరసత్వ ప్రక్రియలో ఇటువంటి విధానాలను పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ దేశ మంత్రి వర్గం తేదీ నిర్ణయించగానే ఇది అమల్లోకి వస్తుంది. ఈ క్రమంలో న్యాయస్థానం కూడా దీని అమలు తుదిగడువును 2026 జనవరికి నాటికి పొడిగించింది. ఇక ఒక్కసారి ఇది అమల్లోకి రాగానే పౌరసత్వ దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని లాయర్లు పేర్కొన్నారు.



## జెలెన్‌స్కీ పోరాడగలడు..

### శాంతి ప్రణాళికపై ట్రంప్

**వాషింగ్టన్ :** మూడేళ్లకు పైగా కొనసాగుతున్న రష్యా– ఉక్రెయిన్ యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 28 సూత్రాలతో శాంతి ప్రణాళిక రూపొందించిన సంగతి తెలిసిందే. దీనిపై ఉక్రెయిన్‌తో పాటు దాని మిత్ర దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో శాంతి ప్రణాళికపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రణాళిక చివరి ప్రతిపాదన కాదని పేర్కొన్నారు . తాము ప్రతిపాదించిన శాంతి ప్రణాళికపై గురువారం లోపు స్పందించాలని ఉక్రెయిన్‌కు ట్రంప్ అల్టిమేటం జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఇందులోని అనేక అంశాలు రష్యాకు అనుకూలంగా ఉండటంపై ఉక్రెయిన్‌తో పాటు దాని మిత్ర దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇందులో మార్పులు అవసరమని సూచించాయి. దీనిపై విలేకరులతో ట్రంప్ మాట్లాడారు. ఇది చివరి ప్రతిపాదనా? అని విలేకరులు అడగ్గా.. ట్రంప్ కాదని బదులిచ్చారు. జెలెన్‌స్కీ దీన్ని తిరస్కరిస్తే? అని ప్రశ్నించగా.. తన చిన్న హృదయంతో అతడు పోరాడగలడని వ్యాఖ్యానించారు. తాను శాంతి మాత్రమే కోరుకుంటున్నాని, ఏదో ఒక విధంగా ఈ యుద్ధాన్ని ముగించాలని ఉద్ఘాటించారు. ఈ ప్రతిపాదనను మెరుగుపరిచేందుకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీతో పాటు ఉక్రెయిన్‌కు చెందిన సీనియర్ భద్రతాధికారులు జెనీవాలో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఇక, శాంతి ప్రణాళికపై జెలెన్‌స్కీ మరోసారి స్పందించారు. యుద్ధం ముగించడానికి అవసరమైన చర్యలపై తమ భాగస్వాములతో చర్చలు జరిపినట్లు తెలిపారు. ఉక్రెయిన్ జాతీయ ప్రయోజనాలను కాపాడటంతో పాటు రష్యా మరోసారి తమపై దాడికి పాల్పడకుండా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేదానిపై మాట్లాడినట్లు వెల్లడించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కోరుకోలేదని, శాంతి చర్చలతో దాన్ని ముగించాలనే అనుకుంటోందని జెలెన్‌స్కీ కార్యాలయం తెలిపింది. దొనెట్స్క్ వంటి పలు కీలక ప్రాంతాలను ఉక్రెయిన్ వదులుకోవడంతో పాటు ఆ దేశ సాయుధ దళాలను తగ్గించుకోవడం వంటి కీలక అంశాలతో యూఎస్ ఈ ప్రణాళికను రూపొందించింది. ఈ ప్రతిపాదనపై రష్యా సానుకూలంగా స్పందించింది. చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో దీన్ని అంగీకరించాల్సిందేనని జెలెన్‌స్కీపై అమెరికా ఒత్తిడి చేస్తోంది. అగ్రరాజ్యం ఒత్తిడికి తలొగ్గి.. ఉక్రెయిన్ అధ్యక్షుడు దీన్ని అంగీకరిస్తారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

## అమెరికా మాజీ అధ్యక్షుడికి గ్రహాంతరవాసుల సమాచారం

### న్యూయార్క్ పోస్ట్ డాక్యుమెంటరీ



**న్యూయార్క్ :** కేవలం భూమి మీదనే జీవజాలం ఉందా? ఈ సువిశాల అంతరిక్షంలో ఇలాంటి గ్రహాలు ఇంకేమైనా ఉన్నాయా? అక్కడ గ్రహాంతరవాసులు జీవిస్తున్నారా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాల కోసం చాలా ఏళ్లుగా శాస్త్రవేత్తలు పరిశోధనలు సాగిస్తూనే ఉన్నారు. గ్రహాంతరవాసులపై కచ్చితమైన సమాచారం లేకపోయినప్పటికీ.. ఏదో ఒక గ్రహంపై జీవం ఉండే అవకాశముందని పలువురు నమ్ముతున్నారు. వాటికి మరింత ఊతమిచ్చే అనేక ఘటనలు చోటుచేసుకున్నట్లుగా పలు దేశాల శాస్త్రవేత్తలు పేర్కొంటుంటారు. కాగా తాజాగా న్యూయార్క్ పోస్ట్ విడుదల చేసిన ఓ డాక్యుమెంటరీలోనూ గ్రహాంతర జీవుల ప్రస్తావన వచ్చింది. వాటికి సంబంధించిన సమాచారం అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ బుష్ సీనియర్‌కు కూడా తెలుసని అందులో పేర్కొన్నారు. నివేదిక ప్రకారం.. మూడు అంతరిక్ష నౌకలు హొలోమన్ ఎయిర్ ఫోర్స్ బేస్ సమీపానికి వచ్చాయి. వాటిలో ఒకటి కిందకు దిగింది. అందులో నుంచి ఓ గ్రహాంతర వాసి కిందకు వచ్చి వైమానిక దళం సిబ్బందితో మాట్లాడడానికి ప్రయత్నించినట్లు అధికారులు బుష్‌కు సమాచారం ఇచ్చారని ఎరిక్ డేవిస్ వెల్లడించారు. అయితే మిగితా విషయాలేవీ బుష్ తనతో చెప్పలేదని.. ఇతరులతోనూ చర్చించలేదని అన్నారు. గ్రహాంతర వాసులకు సమీపంగా వెళ్లిన సిబ్బందికి కాలిన గాయాలు, అంతర్గత మచ్చలు ఏర్పడినట్లు స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో రోగనిరోధక శాస్త్రవేత్త, క్యాన్సర్ పరిశోధకుడు గ్యారీ నోలన్ నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికతో గ్రహాంతర జీవులపై మరోసారి చర్చ మొదలైంది.

## ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు

### చండీగఢ్ బిల్లుపై కేంద్రం




**న్యూఢిల్లీ :** కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని పంజాబ్‌లోని పార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తుండడంతో ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చేలా రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది. అందరితో చర్చలు జరిపిన తర్వాతే బిల్లుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. "చండీగఢ్‌కు చట్టాలను సులభతరం చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ అంశంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఈ ప్రతిపాదనలో చండీగఢ్ పరిపాలన, పంజాబ్, హరియాణాతో దాని సంబంధాల గురించి ఏమీ లేదు. చండీగఢ్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని.. అందరినీ సంప్రదించిన తర్వాతే ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటాం. రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే ప్రణాళిక లేదు" అని హోంమంత్రిత్వ శాఖ అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. కాగా కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ఇటీవల ప్రతిపాదించింది. దీనికిగాను రాజ్యాంగ అధికరణం 131ను సవరిస్తూ బిల్లు తీసుకురానుంది. అయితే చండీగఢ్ తమ రాష్ట్రానికే చెందాలని కోరుతున్న పంజాబ్ నేతలు కేంద్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నారు. ఈ బిల్లును ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్, అకాలీదళ్ తీవ్రంగా వ్యతిరేకించాయి. దీనిపై పంజాబ్ సీఎం, ఆప్ నేత భగవంత్ మాన్, పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా స్పందిస్తూ.. భాజపా ప్రభుత్వం పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## ఎక్కడో ఏదో తప్పు జరిగింది : ప్రశాంత్ కిశోర్



**బిహార్ :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. అయితే, దీనిని నిరూపించేందుకు తన వద్ద ఆధారాలు లేవన్నారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్ పార్టీ ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇది తనకు బాధాకరమని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో తమ బృందం సేకరించిన అభిప్రాయాలకు.. వచ్చిన ఫలితాలకు పొంతనలేదన్నారు. ఎక్కడో ఏదో తప్పు జరిగిందని తాను నమ్ముతున్నానన్నారు. ప్రజలకు తెలియని పార్టీలకు కూడా లక్షల ఓట్లు రావడంపై అనుమానం వ్యక్తం చేశారు. 'ఈవీఎంలు తారుమారయ్యాయని చెప్పాలని కొందరు నన్ను అడుగుతున్నారు. ఓడిన తర్వాత చేసే ఆరోపణలు ఇవి. దీనికి సంబంధించి నా దగ్గర ఆధారాలు లేవు. కానీ, చాలా విషయాలు సరిపోలడం లేదు. ప్రాథమికంగా ఏదో జరిగినట్లు నాకు అన్పిస్తోంది. అదేంటో తెలియదు' అని ప్రశాంత్ కిశోర్ అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన అనంతరం రాష్ట్రంలోని మహిళలకు అధికార ఎన్డీయే కూటమి రూ.10వేలు అందజేయడంపై ఆయన విమర్శలు చేశారు. ఓటమి నేపథ్యంలో తన రాజకీయ జీవితం ముగిసిందంటూ వస్తున్న వార్తలను తోసిపుచ్చారు. బిహార్‌లో 243 అసెంబ్లీ సీట్లకు ఇటీవల ఎన్నికలు జరగ్గా.. ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. 238 సీట్లకు ప్రశాంత్ కిశోర్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయగా.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఈ ఓటమికి 100 శాతం తానే బాధ్యత తీసుకుంటానని ఇటీవల ఆయన పేర్కొన్నారు.

## జొమాటో, స్విగ్గీకి పోటీగా మ్యాజిక్‌పిన్-రాపిడో







**న్యూఢిల్లీ :** దేశంలో ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్స్ జొమాటో, స్విగ్గీల ఆధిపత్యాన్ని అధిగమించేందుకు మ్యాజిక్‌పిన్, రాపిడో సంస్థలు చేతులు కలిపాయి. మూడో అతిపెద్ద ఫుడ్ డెలివరీ యాప్ అయిన మ్యాజిక్‌పిన్ తన రెస్టారెంట్ నెట్‌వర్క్‌ను రాపిడో యాజమాన్యంలోని 'ఓన్‌లీ' ప్లాట్‌ఫాంతో అనుసంధానం చేయనున్నట్లు సమాచారం. ఆగస్టులో బెంగళూరులో ప్రారంభమైన ఓన్‌లీని ఇతర నగరాలకు విస్తరించే ప్రయత్నాలలో భాగంగానే ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఆన్‌బోర్డింగ్ పూర్తయ్యే సరికి, దేశవ్యాప్తంగా 80 వేల కంటే ఎక్కువ రెస్టారెంట్లను రాపిడో ఓన్‌లీ యాక్సెస్ చేసుకోనుంది. మరోవైపు.. కొన్ని ప్రాంతాల్లో రాపిడో డెలివరీ ఫ్లీట్‌ను వినియోగించుకునే అవకాశం మ్యాజిక్‌పిన్‌కు లభిస్తుంది. "మా మర్చంట్ టీమ్ ద్వారా రెస్టారెంట్లను నేరుగా ఆన్‌బోర్డ్ చేసుకోవడమే రాపిడో ప్రధాన విధానం. కొన్ని నగరాల్లో మాజిక్‌పిన్‌తో లాజిస్టిక్స్ పార్ట్నర్లుగా కూడా కలిసి పని చేస్తు న్నాము. మా కెప్టెన్ ఫ్లీట్ చివరి దశ డెలివరీలను నిర్వహి స్తుంది. వ్యాపారుల కోసం నమ్మకమైన, చవకైన, డెలివరీ పరిష్కారాలను అందించడమే మా లక్ష్యం" అని రాపిడో ప్రతినిధి ఈ–మెయిల్ సమాధానంలో తెలిపారు. అయి తే మ్యాజిక్‌పిన్ నుంచి ఇంకా స్పందన రానట్లు సమాచారం. మ్యాజిక్‌పిన్, రాపిడో కలయికతో ఈ రంగంలో కొంత చలనం తెచ్చే అవకాశమున్నా, ఫుడ్ డెలివరీ వ్యాపారంలో నెగ్గడం అంత సులువు కాదని నిపుణుల అభిప్రాయం. రైడర్ల పారితోషికాలు, డెలివరీ ఖర్చులు, కస్టమర్ ఆఫర్ల మధ్య బ్యాలెన్స్ చేసుకోవాల్సి ఉంటుంది. బ్రాండ్లు, రెస్టారంట్లతో సంబంధాలు బలోపేతం చేయడం కూడా సవాలే. అలాగే వినియోగదారుల విశ్వాసాన్ని గెలుచుకోవడం పెద్ద పరీక్ష. ఏళ్లుగా విశ్వసనీయత, వేగం ఆధారంగా జొమాటో, స్విగ్గీలు ఈ రంగంలో బలమైన పునాది వేసుకున్నాయి.



## కూకట్‌పల్లిలో ఘనంగా ఎన్‌సిసి వ్యవస్థాపక దినోత్సవం

**కూకట్‌పల్లి, నవంబర్ 23, (జనం వార్త) :** నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) 78వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి జెనసీస్ పాఠశాల ప్రాంగణంలో వార్షికోత్సవ సంబరాలను పాఠశాల నిర్వాహకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి మాట్లాడుతూ ఎన్‌సిసి క్రమశిక్షణ గల జీవన విధానంతో పాటు ఐకమత్యము, దేశం పట్ల భక్తి, సహాయం చేయాలనే సేవా తత్పరతను పెంపొందిస్తుందన్నారు. పాఠశాల దశ నుండి ఎన్‌సిసిలో చేరిన విద్యార్థులు ఎందరో నేడు దేశానికి సేవలు అందిస్తున్నారన్నారు. ప్రస్తుత విద్యార్థులంతా ఎన్‌సిసిలో చేరి క్రమశిక్షణ కలిగిన జీవన విధానాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి చీఫ్ ఆఫీసర్ గీత జోసెఫ్ 7 తెలంగాణ బి ఎన్ ఎన్ సి సి, అనిల్ కుమార్ థర్డ్ ఆఫీసర్ 4 తెలంగాణ బిఎన్ ఎన్‌సిసి, డి రవి కుమార్ 1 తెలంగాణ ఆర్టిలరీ బీటీవై, ఎన్ సి సి జెనిసిస్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారత్‌లో అనేక పేలుళ్లకు పాక్ ప్రణాళిక : ఫడణవీస్



**న్యూఢిల్లీ :** దిల్లీలో ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడు ఘటన దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై తాజాగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ పాకిస్థాన్‌పై పలు ఆరోపణలు చేశారు. పొరుగునున్న పాక్ ఎర్రకట వద్ద పేలుడుకు కుట్ర పన్నిందన్నారు. శనివారం 26/11 ముంబయి పేలుళ్ల స్మారక కార్యక్రమంలో మాట్లాడుతూ ఫడణవీస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫరీదాబాద్‌లోని ఉగ్ర మాడ్యూల్‌ను భద్రతాధికారులు ఛేదించడాన్ని ప్రశంసించారు. మాడ్యూల్ నుంచి 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. దీని కారణంగా ముంబయితో సహా అనేక నగరాల్లో ఉగ్రదాడులు జరగకుండా నిరోధించగలిగామన్నారు. యుద్ధంలో నేరుగా భారత్‌ను ఓడించలేని పాక్.. ఇలాంటి ఉగ్రదాడులకు పాల్పడుతోందన్నారు. ఎర్రకోట వద్ద బాంబు పేలుడుకు ఆ దేశమే కుట్ర పన్నిందన్నారు. భారత్‌లోని అనేక ప్రాంతాల్లో బాంబు పేలుళ్లకు ప్రణాళికలు చేసిందన్నారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడితో పాటు ఎర్రకోట పేలుడు గురించి ఫడణవీస్ మాట్లాడారు. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగవని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టం చేశారన్నారు. ఈ సందర్భంగా ఉగ్రవాద ముప్పు ఇంకా కొనసాగుతోందని.. దేశం అప్రమత్తంగా ఉండాలని ఆయన వ్యాఖ్యానించారు.

## అమెరికా వీసా రాకపోవడంతో మనస్తాపం.. యువ వైద్యురాలి ఆత్మహత్య



**హైదరాబాద్:** గుంటూరుకు చెందిన డాక్టర్ రోహిణి హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఏడాది నుంచి ఆమె అమెరికా వీసా కోసం ఎదురు చూస్తున్నారు. అక్కడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో జే1 వీసా రాలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన డాక్టర్ రోహిణి హైదరాబా ద్‌లోని నివాసంలో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాలన్న ఆశ యంతో కష్టపడి చదివిన రోహిణి మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆమె మృతదేహాన్ని గుంటూరుకు తరలించారు.



## జపాన్ హద్దులు దాటింది

### చైనా హెచ్చరిక

**చైనా :** తైవాన్ వ్యవహారంలో సైనికపరంగా జోక్యం చేసుకునే అవకాశం లేకపోలేదంటూ జపాన్ నూతన ప్రధాని సనై తకాయిచి చేసిన వ్యాఖ్యలను చైనా తీవ్రంగా ఖండించింది. వాటిని దిగ్భ్రాంతికరమైనవిగా పేర్కొంది. ఈ వ్యాఖ్యల ద్వారా టోక్యో తన హద్దులను దాటిందని చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ మండిపడ్డారు. తైవాన్ తమ దేశంలో అంతర్భాగమని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తున్న విషయం తెలిసిందే. తైవాన్ విషయంలో చైనా నౌకాదళ ముట్టడి, ఇతరత్రా దుందుడుకు చర్యలు.. జపాన్ సైనికపరమైన జోక్యానికి కారణం కావచ్చని ఇటీవల తకాయిచి వ్యాఖ్యానించారు. దీన్ని ఖండిస్తూ.. వాంగ్ యీ పేరిట చైనా విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. "తైవాన్ విషయంలో సైనిక జోక్యానికి యత్నిస్తామని జపాన్ నేతలు బహిరంగంగా తప్పుడు సంకేతాలు పంపడం, సంబంధం లేని విషయాలపై మాట్లాడటం దిగ్భ్రాంతికరం. ఈ వ్యవహారంలో రెడ్ లైన్ దాటారు. మేం దీటుగా స్పందిస్తాం" అని వాంగ్ యీ పేర్కొన్నారు. జపాన్ సైనికవాదం తిరిగి పుంజుకోకుండా నిరోధించాల్సిన బాధ్యత అన్ని దేశాలపై ఉందని వాంగ్ యీ తెలిపారు. జపాన్ ప్రధాని తకాయిచి అంతర్జాతీయ చట్టాలను, దౌత్య నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించారని ఆరోపిస్తూ బీజింగ్ ఇప్పటికే ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్‌కు ఓ లేఖ రాసింది. ఆ దేశం సాయుధ జోక్యానికి యత్నిస్తే.. అది దురాక్రమణ చర్యే అవుతుందని పేర్కొంది. సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకుంటామని స్పష్టం చేసింది.



## ఇందిరమ్మ చీరల పంపిణీ

**ఇల్లందు :** ఇందిరమ్మ రాజ్యంలో పేదవాళ్లు స్థితిమంతులు కావాలనేదే రేవంత్ రెడ్డి లక్ష్యమని ఈ లక్ష్యంతోనే నిరుపేద మహిళలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరను పంపిణీ చేస్తున్నామని, స్థితిమంతులు తినే సన్నబియ్యాన్ని పేదవాళ్లు సైతం తినాలని సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా అందజేస్తున్నామని ఈ సన్న బియ్యం పంపిణీ దేశంలో ఎక్కడా లేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే పంపిణీ చేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యమే మహిళల రాజ్యమని మహిళలందరూ ఆదరిస్తానే ఈ సందర్భంగా గుర్తు చేస్తూ మహిళల పేరు మీదనే అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దు ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదులపల్లి అనసూయ, మాజీ సర్పంచులు పాయం స్వాతి, కల్తీ పద్మ, ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు, పట్టణ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, మండల రాము, చిల్లా శ్రీను, మడుగు సాంబమూర్తి, ఇల్లందు ఎంపీడీవో ధన్సింగ్, ఎం సి ఆర్ డి ఓ చిరంజీవి, పంచాయతీ సెక్రటరీలు వివిధ శాఖల అధికారులు, పార్టీ బాధ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘాలకు చీరలు పంపిణీ

**సదాశివనగర్ :** సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామంలో మహిళ సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ,... రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం కోటి మహిళా శక్తి చీరలను పంపిణీ చేసినట్టు తెలిపారు. సమాజంలో మహిళల గౌరవం ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ప్రగతిశీల పథకం అని వెల్లడించారు .మొదటి విడత నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతంలో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## భూ వివాదంలో అక్క కుటుంబంపై తమ్ముడి దాడి

**సూర్యాపేట :** భూ వివాదంలో అక్క కుటుంబంపై తమ్ముడు హత్యాయత్నం చేసిన ఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాకత్ గూడెంలో జరిగింది. అక్కతోపాటు, ఇద్దరు మేనకోడళ్లని ట్రాక్టర్‌తో ఢీ కొట్టి చంపేందుకు మేనమామ ప్రయత్నించాడు. ఈ ఘటన నుంచి బాధితులు గాయాలతో బయటపడ్డారు. నిందితుడు ఉపేందర్‌రెడ్డి ఏపీలోని కృష్ణా జిల్లా తిరువూరులో బీఎస్ఎన్ఎల్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మునగాల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తమకు రక్షణ కల్పించాలంటూ బాధితులు సూర్యాపేట జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.



## ప్రసాద్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి :** పేద ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం నాడు మియాపూర్ డివిజన్ లోని పరిధి లో లక్ష్మీ నగర్ కాలనీలో ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కంటెస్టెడ్ ఎమ్మెల్యే మొవ్వ సత్యనారాయణ సామాజిక సేవ చేయాలనే ఆలోచనతో ప్రసాద్ ఫౌండేషన్ వారు ముందుకు వచ్చిన సందర్భంగా ఉచిత వైద్య పరీక్షలు నిర్ధారించడం అభినందనీయమన్నారు పేద ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రసాదు ఫౌండేషన్ వారు ఆధ్వర్యంలో మేడి కోవర్ హాస్పిటల్ వారు కార్డియాక్ ఆర్థోపెటిక్ ఆంకాలజీ గైనకాలజీ, పీడియాట్రిక్, కంటి వైద్య పరీక్షలు, దంత వైద్య పరీక్షల సమయంలో, ఆంకాలజీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బనవతారెడ్డి, చందానగర్ సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి , సీనియర్ నాయకులు మోహన్ ముదిరాజ్, గంగాధర్, కిరణ్ యాదవ్, రోజా, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మేక సరిత లక్ష్మీ నగర్ కాలనీ అసోసియేషన్ పెద్దలు మహిపాల్, బాలు నాయుడు, శ్రీరామ్ రెడ్డి, మాతృశ్రీ నగర్ కాలనీ అధ్యక్షులు అనిల్ కావూరి, బికే ఎన్ క్లేవ్ కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సీనియర్ సిటిజన్స్ రావిపాటి కోటేశ్వరావు, ఆలపాటి శివాజీ, ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు వినోద్, ఎం ఆర్ కె చౌదరి, పెద్దబాబు, శ్రీను చౌదరి, భాష, శ్రీరామచంద్రమూర్తి, వంకినేని రవి, పరమేష్, నాని, శ్రీకాంత్ చౌదరి, ప్రసాదు ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ కాలనీ, ఓంకార్ నగర్ కాలనీ నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 250సీ రూట్ బస్సు రాంపల్లి వరకు విస్తరణ

**మేడిపల్లి :** 250సీ రూట్ బస్సులు చర్లపల్లి నుండి రాంపల్లి వరకు విస్తరించినట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ఆదివా రం ఆమె మాట్లాడుతూ... రాంపల్లి గ్రామం పరిసర కాలనీల ప్రజల రవాణా సౌకర్యార్థం నూతన బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు చర్లపల్లి వరకు మాత్రమే నడుస్తున్న 250సీ రూట్ బస్సు సేవలను ప్రజల సౌకర్యార్థం రాంపల్లి గ్రామం వరకు పొడిగించినట్లు తెలిపారు. రాంపల్లి ప్రాంత ప్రజలు ఇకపై చర్లపల్లి, మల్లాపురం, నాచారం, హబ్సిగూడ, తార్నాక మీదుగా సికింద్రాబాద్ చేరుకునే అవకాశాన్ని మరింత సులభంగా పొందనున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు, ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు రాంపల్లి నుంచి లభించేలా ఏర్పాట్లు చేశామని డిపో మేనేజర్ కవిత తెలిపారు. ప్రయా ణికులు



ఈ కొత్త బస్సు సేవను విస్తృతంగా వినియోగించుకుని ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**ఇల్లందు :** మండలంలోని 76 మందికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన 22 లక్షల 49 వేల చెక్కులను ఆదివారం ఇల్లందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మండల వైస్ మాజీ ఎంపీపీ మండల రాము, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదులపల్లి అనసూయ, ఇల్లందు మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు మోకాళ్ళ వెంకటమ్మ, బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి, సుదిమల్ల మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, మహిళా నాయకురాలు మడుగు వెంకటలక్ష్మి, బానోత్ శారద, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు, మండల కాంగ్రెస్



వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లి రాజు, పట్టణ ప్రముఖ నాయకులు మడుగు సాంబమూర్తి, బోల్ల సూర్యం, చిల్ల శ్రీను, తాటి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంత ఇంటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్

**శంకర్‌పల్లి :** శంకర్ పల్లీ మండలం జన్వాడ గ్రామ వాసి, కుమ్మరి అనురాధ, రంగం నవీన్ కుమార్ వారికి ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్. నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపి వారికి నూతన వస్త్రారు సమర్పించారు. జన్వాడ గ్రామంలోకి భీమ్ భరత్ కు మాజీ ఎంపిటిసి మైసయ్య ఆధ్వర్యంలో డప్పు చప్పులతో ఘనంగా ఆహ్వానం పలకడం జరిగింది. కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, జాతీయ నాయకులు శేరి అనంత రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, శంకర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బద్దం కృష్ణా రెడ్డి, మాజీ ఎంపీటీసీ తలారి మైసయ్య , చంద్ర శేఖర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లింగం రజిత, శెట్టి అశోక్, చిటికెరీ ఈశ్వర్, కమ్మరి కవిత, గ్రామ అధ్యక్షుడు తలారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు చిటికెరీ యాదయ్య, సురేందర్ గోపులారం, శివ,



ఇంద్ర రెడ్డి, ఈశ్వర్ నాయక్ , రమేష్ నాయక్, శంకర్ నాయక్, సీనియర్ నేతలు ప్రేమదాస్, సాయి, రాజు, మల్లేష్, శేఖర్, శ్రీశైలం అశోక్, అనిల్, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

- టిఆర్టిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ రాములు
- ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాసరావు, వేణు

**ఖమ్మం :** ప్రస్తుతం ఇన్ సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు,2010 సంవత్సరం కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్ )రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఖమ్మం నగరంలోని టీఎన్జీవో భవన్ లో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా టిఆర్టిఎఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన రాములు మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు సర్వీస్‌లో కొనసాగాలన్న,ప్రమోషన్ పొందాలన్నా, ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ క్వాలిఫై కావాలనడం అసమంజసం అని తెలిపారు.గతంలో నిర్వహించిన డీఎస్సీ నోటిఫికేషన్లలో ఉద్యోగాలు సాధించి,సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ ప్రస్తావన లేదని గుర్తు చేశారు.సుమారుగా 25 సంవత్సరాలకి పైగా సర్వీస్ కలిగిన సీనియర్ ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ క్వాలిఫై కావాలనడం సరైంది కాదన్నారు.ఈ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్సిటిఈ) నిబంధనలను మార్చి సీనియర్ ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని కోరారు.



### టీఆర్టీఎఫ్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

టీఆర్టీఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఆ సంఘం సర్వస భ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు మట్టా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా సింగారపు



వేణు ఎన్నికయ్యారు.అదే విధంగా అసోసియేట్ అధ్యక్షులుగా బి.వీరేంద్ర, ఉపాధ్యక్షులుగా బి.రమేష్, ఎన్.వెంకటేశ్వర్లు, బి.జాన్, కార్యదర్శులుగా మందుల బిక్షం, డి.శ్రీనివాస్, జి.నరసింహారావు, ఎండి.ఇర్ఫాన్,రాష్ట్ర కౌన్సిలర్స్ గా ధరావత్ రాములు, బానోత్ బాలాజీ, జమ్ముల వెంకటేశ్వర్లు,జినక శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు గట్టిగుండ్ల దుర్గయ్య, కర్నె సంపత్ కుమార్,సుంచు బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా జయంతి వేడుకలు

**కామారెడ్డి :** తెలంగాణ యువజన సర్వీసుల శాఖ , జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్, ఆదేశాలనుసారంగా సత్య సాయి బాబా 100 సంవత్సర ల జయంతి సందర్భంగా సత్య సాయి బాబా మందిరం లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ మధు మోహన్ సత్య సాయి బాబా ఫోటో కి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అదనం కలెక్టర్ శ్రీ మధుమోహన్ సత్య సాయి బాబా యొక్క సేవల గురించి మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీ రంగ వెంకటేశ్వర్ గౌడ్



,సత్య సాయి బాబా సేవ సమితి కన్వీనర్ ఎస్ లింబాద్రి, శ్రట భాస్కర్ శర్మ , సత్య సాయి బాబా సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మహిళలకి ఇందిరమ్మ చీరలు పంపిణీ

**ఖమ్మం :** మహిళలు ఆర్థికంగా బలోపేతమైతే కుటుంబాలు బాగు పడతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం రూరల్ మండలంలోని టిసీవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల సహాయ సంఘాల మహిళలకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జీ తుంబూరి దయాకర్ రెడ్డి తో కలిసి ఆయన ఇందిరమ్మ చీరెలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరె అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం చీరెలు పంపిణీని చేపట్టిందని తెలిపారు.అర్హులైన మహిళలకి ఇందిరమ్మ చీరెలని ఇంటింటికి వెళ్లి అందజేయాలని,ఎలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు.మహిళల ఉన్నతికి పటిష్ట కార్యాచరణలో బాగంగా పెట్రోల్ పంపు,సోలార్ విద్యుత్ ప్లాంట్,ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని తెలియజేశారు. నియోజకవర్గ,మండలాలు,గ్రామాల వారిగా ప్రత్యేక అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా,మండల, గ్రామ,మహిళ సమాఖ్యలు,సెర్ప్ సిబ్బందిని సమన్వయం చేసుకొని చీరెల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో అర్హులైన మహిళలు మొత్తం 53 వేల మందికి చీరెలు పంపిణీ సజావుగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ అనుదీప్ ఆదేశించారు.క్యాంప్ కార్యాలయం ఇంచార్జీ తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పాలేరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోగతికి తోడ్పుతుందని, అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరెలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య, మద్దులపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, తహసీల్దార్లు రాంప్రసాద్,విల్సన్,వెంకటేశ్వర్లు,ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభం

- సభ్యత్వానికి 3 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం
- సభ్యత్వంలో సీపీఎస్ ఉద్యోగుల బలాన్ని చాటాలి
- జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్

**ఖమ్మం :** సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని టీఎస్ సీపీఎస్ ఈయూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ అన్నారు.సీపీఎస్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యోగ,ఉపాధ్యాయులతో కలిసి ఆయన ప్రారంభించారు.శశిధర్ నాయకత్వంలో సీపీఎస్ ఉద్యోగ నాయకుల బృందం శనివారం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ ప్రధాన కార్యాలయంలో డీఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా సిద్దార్థ్ విక్రమ్ సింగ్ ఓపిఎస్ అమలుచేస్తున్న రాష్ట్రాలు,అమలు తీరు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం సిద్దార్థ్ విక్రమ్ సింగ్ సీపీఎస్ సభ్యత్వం స్వీకరించి,సీపీఎస్ ఉద్యోగుల న్యాయ పోరాటానికి మద్దతు పలికారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శశిధర్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా సీపీఎస్ రద్దుకై రాష్ట్ర,జాతీయ స్థాయిలో పోరాటం చేస్తున్నామని,ప్రతి ఒక్క సీపీఎస్ ఉద్యోగి సభ్యత్వం స్వీకరించి సీపీఎస్ ఉద్యోగుల బలాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలని తెలిపారు.దురదృష్టవశాత్తు చనిపోయిన సీపీఎస్ ఉద్యోగుల కుటుంబానికి ఎంతో కొంత భరోసా కల్పించాలనే ఉద్దేశంతో టీఎస్ సీపీఎస్ ఈయూ రాష్ట్ర శాఖ సీపీఎస్ సభ్యత్వానికి మూడు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించిందన్నారు. సీపీఎస్ సభ్యత్వం పొందిన వారికి 1 ఫిబ్రవరి,2026 నుండి సంవత్సరకాలం పాటు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుగులోత్ మోహన్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఐ.భాను, సీపీఎస్ ఉద్యోగులు రవికుమార్,కవిత, భావన, షరీఫ్, రాజశేఖర్, మనీషా, అర్షియా, ఇందిరా, మహేష్ తదితరులు,పాల్గొన్నారు.



## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**షాబాద్ :** గత కొన్ని రోజుల క్రితం ఆకస్మితంగా మృతి చెందిన తోటి విద్యార్థి (మిత్రుడు) వేమారెడ్డి మరణ వార్త విని చలించిన తోటి మిత్రులు అందరూ కలిసి మిత్రుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలుపుతూ...తమ వంతు సహాయంగా ఒక లక్ష రూపాయల నగదును సమకూర్చి ఆదివారం మృతుని తిరుమలాపురం స్వగృహంలో కుటుంబ సభ్యులకు నగదును అందజేసిన 2000–2001 పదవ తరగతి బ్యాచ్ మిత్ర బృందం. తమ తోటి మిత్రుడు తమతో లేకపోవడం చాలా బాధాకరం అంటూ వారి బాధను వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తమ వంతు సహాయంగా ముందుకు వచ్చి సహాయం అందించిన మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఏ కష్టంలోనైనా, సంతోషంలోనైనా ఇలానే ముందుండి ముందుకు సాగుతామని మిత్రులందరం ఏకధాటిగా నిలుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం కోసం హర్నిశలు కష్టపడి శ్రమించిన యాదగిరి, రాజేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వేమారెడ్డి కుటుంబ సభ్యులు, తోటి స్నేహితులు. ఈ కార్యక్రమంలో మిత్రులు రమేష్ గౌడ్, మహేందర్ గౌడ్, మహబూబ్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ యాదవ్, కృష్ణ గౌడ్, మహేష్ గౌడ్ ,మాణిక్యం, యాదగిరి, రాంబాబు, బాలరాజ్, జుట్టు రమేష్, ముత్యాల రాములు, డాక్టర్ ఇమ్రాన్, బందయ్య, రవీందర్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ రిజర్వేషన్‌లు ఖరారు..!

- గెజిట్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సర్పంచ్ ఆశావహ అభ్యర్థుల ఉత్కంఠకు తెర
- రేపో మాపో జారీకానున్న ఎన్నికల నోటిఫికేషన్

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేయాలకునున్న సర్పంచ్ ఆశావహ అభ్యర్థుల ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 20 మండలాల గ్రామపంచాయితీ స్థానాలకు రిజర్వేషన్ లు ఖరారయ్యాయి. ఇందుకు సంబంధించి గెజిట్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం విడుదల చేశారు. దీనిలో భాగంగా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి,నేలకొండపల్లి, తిరుమలాయపాలెం,ఖమ్మం గ్రామీణం(రూరల్) మండలంలోని వివిధ గ్రామ పంచాయితీల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.

### కూసుమంచి 41 గ్రామ పంచాయితీలు:-

అగ్రహారం (జనరల్ మహిళ),అజ్మీరాహిరామన్ తండా(జనరల్ మహిళ), భగత్ వీడు(ఎస్టీ మహిళ), బోడియాతండా(ఎస్టీ జనరల్), చేగొమ్మ (జనరల్), చౌటపల్లి(బీసీ జనరల్), ధర్మాతండా(జనరల్), ఈశ్వరమాదారం (జనరల్), గైగొళ్లపల్లి(ఎస్టీ మహిళ), గంగబండతండా(జనరల్ మహిళ), గట్టుసింగారం(ఎస్సీ మహిళ), గోరీలపాడుతండా(జనరల్), గుర్వాయిగూడెం(ఎస్టీ జనరల్), జక్కేపల్లి(జనరల్), జక్కేపల్లి కాలనీ(జనరల్), జీళ్లచెర్వు(జనరల్ మహిళ), జుజ్జుల రావుపేట(ఎస్సీ జనరల్), కేశవాపురం(ఎస్టీ మహిళ), కిష్టాపురం(ఎస్సీ జనరల్), కొత్తూరు (బీసీ జనరల్), కూసుమంచి(ఎస్సీ మహిళ),లాల్ సింగ్ తండా(జనరల్ మహిళ), లోక్యాతండా(జనరల్), మల్లాయిగూడెం(ఎస్టీ జనరల్), మల్లేపల్లి(బీసీ మహిళ), మంగళతండా(జనరల్ మహిళ), మునిగేపల్లి(జనరల్ మహిళ), ముత్యాలగూడెం(ఎస్సీ జనరల్), నాయకన్ గూడెం(ఎస్సీ మహిళ), నర్సింహులగూడెం(జనరల్ మహిళ), నేలపట్ల (జనరల్), పాలేరు (ఎస్టీ జనరల్), పెరికసింగారం (జనరల్ మహిళ), పోచారం(ఎస్సీ జనరల్), రాజుపేట(ఎస్టీ జనరల్), రాజుపేట బజార్(ఎస్టీ మహిళ), తురకగూడెం(జనరల్), ఎర్రగడ్డ తండా (జనరల్)

### నేలకొండపల్లి 32 గ్రామ పంచాయితీలు:

ఆచర్లగూడెం(ఎస్సీ మహిళ), అమ్మగూడెం(జనరల్ మహిళ), అనాసాగరం (ఎస్సీ జనరల్), అప్పల నరసింహపురం(జనరల్ మహిళ), ఆరెగూడెం (జనరల్ మహిళ), భైరవునిపల్లి(జనరల్), బోధులబండ(బీసీ జనరల్), బుద్ధారం(ఎస్సీ జనరల్), చెన్నారం(ఎస్సీ మహిళ), చెరువుమాధారం (బీసీ జనరల్), గువ్వలగూడెం(జనరల్ మహిళ), కట్టుకాచారం(ఎస్టీ జనరల్), కొనాయిగూడెం(జనరల్), కొంగర(జనరల్ మహిళ), కోరట్లగూడెం(బీసీ మహిళ), కొత్త కొత్తూరు(ఎస్టీ మహిళ), మండ్రాజుపల్లి (ఎస్టీ జనరల్), మంగాపురంతండా(జనరల్ మహిళ), మోటపురం(జనరల్), ముజ్జగూడెం (ఎస్సీ మహిళ), నాచేపల్లి(ఎస్టీ మహిళ), నేలకొండపల్లి(బీసీ మహిళ), పైనంపల్లి(ఎస్సీ జనరల్),రాజారం పేట(జనరల్), రాజేశ్వరపురం (జనరల్), రామచంద్రాపురం(ఎస్సీ జనరల్), రావిగూడెం (జనరల్), సధాశివపురం(జనరల్), శంకరగిరి తండా(జనరల్ మహిళ), సుర్దేపల్లి(జనరల్ మహిళ),తిర్మలాపురం తండా(జనరల్)

### తిరుమలాయపాలెం 40 గ్రామ పంచాయితీలు:

అజ్మీరాతండా (జనరల్ మహిళ), బచ్చోడు (ఎస్సి జనరల్), బచ్చోడు తండా(జనరల్ మహిళ), బాలాజీనగర్ తండా(జనరల్), బీరోలు (ఎస్సీ జనరల్), చంద్రుతండా (జనరల్ మహిళ), ధమ్మాయిగూడెం(ఎస్సి మహిళ), ఏదుళ్లచెర్వు (ఎస్సీ మహిళ), ఏలువారిగూడెం(ఎస్టీ మహిళ), ఎర్రగడ్డ (జనరల్ మహిళ),గోల్ తండా(ఎస్టీ మహిళ),హస్నాబాద్ (జనరల్ మహిళ),హైదర్ సాయిపేట (ఎస్టీ జనరల్), ఇస్లావత్ తండా (జనరల్), జల్లేపల్లి(ఎస్సి జనరల్), జోగులపాడు(ఎస్టీ జనరల్), జూపెడ (జనరల్), కాకారవాయి(జనరల్), కేశవాపురం(ఎస్సి జనరల్), కొక్కిరేణి (జనరల్), లక్ష్మిదేవిపల్లి(జనరల్), మేడిదపల్లి (జనరల్), మహ్మదాపురం(జనరల్), పడమటితండా(జనరల్ మహిళ), పైనంపల్లి (ఎస్టీ మహిళ), పాతర్లపాడు (జనరల్ మహిళ), పిండిప్రోలు (ఎస్సీ మహిళ), రఘునాథపాలెం(జనరల్), రాజారం(ఎస్సి మహిళ), సొలిపురం(జనరల్), సుబ్లేడు (జనరల్ మహిళ), సుద్ధవాగుతండా(ఎస్టీ జనరల్), తాళ్ల చెరువు(జనరల్), తెట్టెలపాడు (ఎస్సీ జనరల్), తిరుమలాయపాలెం(ఎస్టీ మహిళ), తిమ్మక్కపేట(జనరల్ మహిళ), తిప్పారెడిగూడెం(ఎస్టీ జనరల్).





### ఖమ్మం గ్రామీణం 21 గ్రామ పంచాయితీలు :

ఆరెకోడు (ఎస్సీ మహిళ),ఆరెకోడు(జనరల్ మహిళ), ఆరెంపుల (జనరల్), చింతపల్లి(ఎస్సీ మహిళ), దారేడు (బీసీ జనరల్), గోళ్లపాడు(బీసీ మహిళ), గూడూరుపాడు (జనరల్), కాచిరాజుగూడెం(ఎస్టీ జనరల్), కామంచికల్ (ఎస్సీ జనరల్), కస్నాతండా(ఎస్టీ జనరల్), కొండాపురం(జనరల్ మహిళ), ఎం. వెంకటాయపాలెం(జనరల్), మంగళగూడెం(బీసీ జనరల్), పడమటి తండా(జనరల్), పల్లెగూడెం (జనరల్ మహిళ), పోలేపల్లి (జనరల్), పోలిశెట్టిగూడెం (జనరల్), పొన్నేకల్(జనరల్), తల్లంపాడు(ఎస్సీ జనరల్), తనగంపాడు (ఎస్టీ మహిళ), తీర్థాల (జనరల్ మహిళ)గా రిజర్వ్ అయ్యాయి.

---

**కామారెడ్డి జిల్లా పరిధిలో నీ కల్లు దుకాణంలో విచ్చలవిడిగా కల్తీ కల్లు, ఏరులై పారుతుంది. పట్టించుకునే నాధులే లేక కల్తీ మందు బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలు గా చలామనవుతున్నారు. వీరికి రాజకీయ అండదండలు ఉన్నాయా లేక అధికారుల అండదండలతో రోజురోజుకు పేట్రేగిపోతున్న వైనం**

- కామారెడ్డి, రాజముద్ర న్యూస్ :



# కల్లు కాదు.. కాలకూట విషం!

## ఏరులై పారుతున్న కల్తీ కల్లు...?

- పేద మధ్యతరగతి వాళ్ళు టార్గెట్ చేస్తున్న వైనం..?
- యువత వ్యసనానికి అలవాటు..?
- జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో తతంగం..?
- ఎక్సైజ్ శాఖ అటువైపు ఊసే లేదు..?
- తనిఖీల పేరుతో కాలయాపన..?
- కల్తీ బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం



### కల్తీ కల్లు ఇలా తయారు..?

వాస్తవంగా ఈ పరిధిలో ఉన్న దుకాణాలలో గీత కార్మికులు నికార్సైన కళ్ళు ప్రతిరోజు 30 నుండి 40 లీటర్లు మాత్రమే అని సమాచారం. అయితే తదుపరి కల్తీ బాబులు ఈ యొక్క సహజమైన కళ్ళు లో అన్ఫజోలం, డైజీ ఫామ్, యూరియా, నిద్ర మాత్రలకు వాడే రెస్టిల్ 0-5, 0-10, ఈస్ట్, పేస్ట్ డబ్బాలు లాంటి వ్యర్థ పదార్థాలతో ఏర్పాటు చేసిన ద్రవపదార్థాన్ని కల్లుగా మార్చి రోజుకు ఈ యొక్క పరిధిలో ఉన్న దుకాణాలలో సుమారు 3 లీటర్ల నుండి 5వేల లీటర్ల వరకు కల్తీకలు తయారుచేసి అమ్ముతున్న వైనం?

### ప్రభుత్వ ఆదాయానికి గండి

ఈ పరిధిలో ఎక్సైజ్ శాఖ హుసే లేక మందు బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా రోజురోజుకు పేట్రేగిపోదు కల్తీ మయంగా మభ్యపెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ , యువతను చెడు దారి పట్టిస్తూ, ప్రజలకు నాణ్యమైన కళ్ళు అమ్మ లేక, ముస్తేదారులు వారికి నచ్చిన వారిని పెట్టుకొని ఇష్టం వచ్చినట్టు దుకాణాలను నడిపిస్తూ ప్రభుత్వానికి సంబంధం లేని విధంగా, ఎక్సైజ్ శాఖ కళ్ళు కప్పి, ప్రజల ప్రాణాలతో చలాట మాట్లాడుతున్న వైనం.

### రోడ్డుకు ఇరువైపులా..!

కల్తీ విచ్చలవిడిగా రాష్ట్ర రహదారి కామారెడ్డి నుండి కరీంనగర్ జిల్లా రెండు జిల్లాలను కలిపే రోడ్డు రహదారిపై విచ్చలవిడిగా ఏరులై పారుతుంది. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఈ తతంగం జరుగుతున్న పట్టించుకున్న వైనం లేకపోలేదు. ఎక్సైజ్ శాఖ అటువైపు ఊసే లేదు.



### రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలలో కల్లోలం..?

కల్తీ కళ్ళు సేవించి డ్రైవింగ్ చేస్తూ రాష్ట్ర రోడ్డుపై అనేక రోడ్డు యాక్సిడెంట్లు జరుగుతున్న సందర్భాలు అనేకం అయినా ఈ యొక్క కల్తీకి అడ్డుకట్ట వేయలేని వైనం, ఇలా కల్తీకల్లు సేవించి వాహనాలు నడిపి ఇటు మందుబాబులు అటు రోడ్డుపై ప్రయాణించే ప్రజలు చాలా సందర్భాలలో రోడ్డు ప్రమాదాలకు గురైన సందర్భాలు లేకపోలేదు..?

### ఎక్సైజ్ శాఖ ఏం చేస్తోంది..?

కాలయాపన చేస్తున్న ఎక్సైజ్ శాఖ ఆ దుకాణాలపై అతి ప్రేమ ఎందుకు, మిగతా షాపులపై సవతి ప్రేమ చూపిస్తూ, ఆ యొక్క గ్రామాల పరిధిలో ఉన్న ముస్తేదారులతో కుమ్మక్కయ్యారా..? అని అనుమానాలు ప్రజలను రేకెత్తిస్తున్నాయి. దీనికి సమాధానంగా ఇప్పుడైనా ఎక్కడైనా ఏ షాప్ లో నైనా తనిఖీలు చేసిన సందర్భంగా లేవు? చేసిన నామమాత్రం గానీ తనిఖీల పేరుతో కాలయాపన?

### ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకున్న సందర్భాలు..?

కల్తీ కల్లు ఏరులై పారుతున్నప్పటికీ జిల్లా కేంద్రానికి కూతవీడు దూరంలో ఉన్న ఎక్సైజ్ శాఖ అధికారులు కానీ ప్రొహిబిషన్ అధికారులు ఎవరు కూడా కన్నెత్తి చూడని వైనం..? సామాన్య మధ్యతరగతి పేద కుటుంబాలు రోడ్డు పాలవుతూ ఆరోగ్యం దెబ్బతిని కుటుంబాలలో, గొడవలకు అనేక కారణాలను రేకిస్తున్న కల్తీకల్లు పై చర్యలు ఎక్కడ? ఇప్పటివరకు ఎక్సైజ్ శాఖ ఆ పరిధిలో ఉన్న దుకాణాలపై కేసులు చేసిన దాఖలాలు లేవు ఎందుకని నికార్సైన క ళ్ళు అమ్ముతున్నారని ప్రజలను మభ్యపెడుతున్న ముస్తేదారులు?

### సమయపాలనకు అడ్డు అదుపు లేదు..?

సమయపాలన విషయానికి వస్తే ఇష్టం వచ్చిన సమయానికి తీయడం వారికి నచ్చిన అర్ధరాత్రి సమయంలో కూడా కళ్ళు దుకాణాలు ఏదేచ్ఛగా నడిపిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వానిబంధనలను తుంగలో తొక్కి, ఇష్టానుసారంగా సమయపాలన లేకుండా పట్టించుకున్న దాఖలాలు లేవు

### యువత పెడదారి పడుతుంది..?

యుక్త వయసు రాగానే నేటి సమాజంలో యువత వ్యసనాలకు అలవాటు పడి మద్యంపై లేదా కల్లు ను తోటి మిత్రులతో యువకులు సేవించడం వలన వ్యసనానికి అలవాటు పడి ఇటు చదువులు సరిగ్గా చదవక, విద్య ఉపాధి అవకాశాలకు దూరమంటూ కుటుంబాలలో తల్లిదండ్రులకు భారంగా మారి, రోజురోజుకు చెడిపోతున్న యువత,

### జిల్లా పాలన అధికారి స్పందించేనా..?

ఇప్పటికైనా యువతని చెడుదారి పట్టనీయకుండా ప్రభుత్వ పాలన అధికారి తక్షణమే చర్యలు తీసుకొని కల్తీ దుకాణాలను తనిఖీ చేయించి శాంపిలను సేకరించి తక్షణమే దుకాణాలను సీజ్ చేయవలసిందిగా మేధావి వర్గం భావిస్తోంది.





# తక్కువ ఆదాయం గలవారు డబ్బు ఆదా చేయడం ఎలా?

చాలా మంది డబ్బు సంపాదన తర్వాత ఆదా చేయడం గురించి తమ ప్రయత్నాలు చేస్తారు. కొంత మంది చొరవ గలవారు ఎంత డబ్బు సంపాదించినా తక్కువ మె-ంత్తంలోనైనా ఆదా చేయడానికి తమ వంతు కృషి చేస్తుంటారు. అధిక ఆదాయం సంపాదించేవారికి, డబ్బు ఆదా చేయడం అంత పెద్ద కష్టం కాకపోవచ్చు. కొందరికి అనుకున్నంత ఆదాయం ఉండదు. అటువంటప్పుడు ఆదా చేయడం వారికి సవాలుగానే అనిపిస్తుంది. కానీ, సరైన దూరదృష్టితో మెరుగైన విధానాలను అనుసరిస్తే ఇది సాధ్యమే అంటున్నారు నిపుణులు.



## బడ్జెట్

మీ ఆదాయం తక్కువగా ఉన్నప్పుడు, డబ్బు ఆదా చేయడానికి మీరు తీసుకోవలసిన ప్రాథమిక అంశాలలో పొదుపు లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం ఒకటి. మీరు పొదుపు లక్ష్యానికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, డబ్బు ఆదా చేయడం సులభం అవుతుంది. ఖర్చులను తగ్గించగల విషయాలను గుర్తించడానికి మీ ఆదాయం, ఖర్చులను ట్రాక్ చేయడం చాలా అవసరం. మీ ఆదాయ స్థాయితో సంబంధం లేకుండా నెలలో మొదటి రోజే బడ్జెట్‌ను సెట్ చేసుకుని దానికి కట్టుబడి ఉండండి. ఇది మీరు కిరాణా సామగ్రి, వ్యక్తిగత సంరక్షణ, బిల్లులు మొదలైన వాటిపై పరిమిత మొత్తాన్ని ఖర్చు చేయడానికి సహాయపడుతుంది.

## షేర్ చేసుకోండి

ప్రపంచవ్యాప్తంగా ఉన్న చాలా మందితో పోలిస్తే, ఇక్కడ ఒక వ్యక్తి.. తన నెలవారీ ఆహారం, ఇంటి అద్దె కోసం చేసే ఖర్చు సగటున ఎక్కువగానే ఉంటుంది. మీరు బ్యాచిలర్ అయితే, అద్దె ఇంటికి ఒకరికి బదులుగా ఇంకొక రూం మేట్‌ను తీసుకోండి. కలిసి ఉండడం, కలిసి వంట చేసుకోవడం లాంటి చర్యలు వల్ల డబ్బు, సమయం చాలా ఆదా అవుతాయి. మీరు అన్ని ముఖ్యమైన ఖర్చులను కవర్ చేసిన తర్వాత, సంపాదనలో కొంత భాగాన్ని పొదుపుగా పక్కన పెట్టండి. క్రమంగా మీ పొదుపును ఆదాయంలో 10% నుంచి 30% వరకు పెంచుకోండి.

## కొనుగోళ్లు, సేవలు

తెలివిగా ఖర్చు చేసే అలవాటును పెంపొందించుకోవడానికి అనవసరమైన ఖర్చులను తగ్గించుకోండి. ప్రతి వస్తువును కొత్తది కొనడానికి బదులుగా వాటిని అద్దెకు తీసుకోవచ్చు. లేదా సెకండ్ హ్యాండ్ వస్తువులను కొనండి. ప్రస్తుతం, తక్కువ ధరలకు వస్తువులను అందించే అనేక యాప్‌లు, అమ్మకాల సైట్‌లు ఉన్నాయి. వాటిని గుర్తించి, మంచి నాణ్యతతో కూడిన చౌకైన వస్తువులను ఎంచుకోండి. ఇది కాకుండా, మీకు ఇకపై అవసరం లేని సభ్యత్వాలు, సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌లను రద్దు చేయండి. ఇందులో జిమ్ సభ్యత్వం, స్ట్రీమింగ్ సేవలు, ఆన్‌లైన్ సభ్యత్వాలు వంటివి ఉండొచ్చు. వాటిని రద్దు చేయడం వల్ల మీరు డబ్బు ఆదా చేసుకుని పొదుపు లక్ష్యాన్ని పెంచుకోవచ్చు.

## ప్రయాణ ఖర్చులు

ప్రస్తుతం చాలా మందికి ప్రయాణాల ఖర్చులు చాలా భారమవుతుంటాయి. కాబట్టి, సాధ్యమైనంత వరకు తక్కువ దూర ప్రయాణానికి వ్యక్తిగత వాహనాన్ని ఉపయోగించండి. దూరపు ప్రాంతాలకు ప్రజా రవాణాను ఉపయోగించండి. ఇంకా మీ సహోద్యోగి మీ ఇంటి వద్దే నివాసం ఉంటుంటే ఇద్దరూ కలిసి ఒక వాహనం మీద వెళ్లి, ఖర్చులు షేర్ చేసుకోవచ్చు. మీకు సొంతంగా వాహనం లేకపోయినా సరే, ప్రస్తుతం వివిధ అప్లికేషన్స్.. చౌకైన ప్రయాణ ఎంపికలను, షేర్డ్ రైడ్‌లను అందిస్తున్నాయి. ఇలాంటి వాటిని ఉపయోగించుకోవడం వల్ల డబ్బు చాలా వరకు ఆదా చేసుకోవచ్చు. ఇంకా మీరు విహార యాత్రలు, పుణ్య క్షేత్రాల సందర్శన వంటివి చేయాలనుకున్నప్పుడు బృందంగా ఏర్పడి వెళ్లడం మేలు. దీనివల్ల ఖర్చులు చాలా వరకు తగ్గి డబ్బు ఆదా చేసుకోవచ్చు.



## బీమా

మీ కుటుంబానికి ఆరోగ్య బీమా, జీవిత బీమా లాంటి కవరేజీలతో రక్షణ కల్పించండి. బీమా పాలసీ తీసుకోవడం కూడా ముందస్తు ఆదా లాంటిదే. ఎందుకంటే, మీ ఆదాయం తక్కువ ఉన్నప్పుడు అనారోగ్యాలు కూడా తోడైతే అది మరింత ఖర్చు. తక్కువ ఆదాయం ఉన్న మీరు ఆసుపత్రి చికిత్సలకు అప్పులు చేయడం, మళ్లీ వాటిని తీర్చడం లాంటి విషయాలు మరింత ఇబ్బంది పెడతాయి. అందుచేత, మీరు ఆరోగ్య బీమా పాలసీని ముందుగానే కలిగి ఉంటే, మీకు మీ కుటుంబ సభ్యులందరికీ ఆరోగ్యం విషయంలో భరోసా లభిస్తుంది. అధిక మె-ంత్తంలో చేతి నుంచి డబ్బు ఖర్చు పెట్టకుండానే వైద్య చికిత్సలు చేయించుకుని ఖర్చుల నుంచి తప్పించుకోవచ్చు. అంతే కాకుండా ప్రతి కుటుంబంలోని సంపాదించే వ్యక్తికి టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్ కూడా చాలా అవసరం. ఇది దురదృష్టకరమైన పరిస్థితుల్లో కుటుంబ యజమాని మరణించినప్పుడు మిగిలిన కుటుంబానికి ఎంతో ఆర్థిక భరోసానిస్తుంది. ముఖ్యంగా ఇది తక్కువ ఆదాయం గల కుటుంబాలకు సంపూర్ణ ఆర్థిక ప్రయోజనాన్నిస్తుంది. టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్ ప్రీమియం చాలా సరసమైంది. ఇది తక్కువ ఆదాయం ఉన్న వ్యక్తులకు కూడా చాలా అనువైంది.

## ఆటోమేట్ సేవింగ్స్

మీరు జీతం అందుకున్న వెంటనే రికరింగ్ డిపాజిట్, మ్యూచువల్ ఫండ్లు వంటి వివిధ పెట్టుబడి పథకాలకు ఆటోమేటిక్‌గా బ్యాంకు నుంచి డబ్బు బదిలీ అయ్యేటట్టుగా ముందుగానే మాండేట్ ఇవ్వడం మంచిది. మ్యూచువల్ ఫండ్లలో నెలవారీ %వాశ్రా% లేదా రికరింగ్ డిపాజిట్లు వంటి పొదుపు పథకాలను ఎంచుకోవడం వల్ల మీరు ప్రతి నెలా రూ.100తో కూడా డబ్బు ఆదా చేయడం ప్రారంభించవచ్చు. తక్కువ ఆదాయం గలవారు ఇటువంటి వ్యూహాలను అమలు చేయడం వల్ల మీరు ప్రతి నెలా డబ్బు ఆదా చేసి భవిష్యత్తు లేదా అత్యవసర ఉపయోగం కోసం ఒక నిధిని సమకూర్చుకోవచ్చు. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు ల ద్వారా, మీరు స్టాక్స్, బాండ్లు, బంగారం మొదలైన వాటిలో చిన్న మొత్తాలను కూడా పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. తక్కువ ఆదాయం ఉన్న వ్యక్తిగా, మీరులో ఒక షేరును కొనుగోలు చేయడం ద్వారా చిన్న మొత్తంతో సేవింగ్స్‌ను ప్రారంభించవచ్చు.



## సంయుక్త.. యాక్షన్

తెలుగులోకి అడుగు పెట్టిన అనతి కాలంలోనే.. 'భీమ్లా నాయక్', 'బింబిసార', 'విరూపాక్ష' లాంటి విజయాలతో అందరి దృష్టినీ ఆకర్షించింది నటి సంయుక్తా మేనన్. ఇప్పుడామె చేస్తున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం 'ది బ్లాక్ గోల్డ్'. యోగేశ్ కేఎంసీ తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో శక్తిమంతమైన పోలీసుగా యాక్షన్ కోణంలో అదరగొట్టనుంది సంయుక్త. అంతేకాదు ప్రస్తుతం ఆమె నిఖిల్ 'స్వయం భూ', లారెన్స్ 'బెంజ్' చిత్రాల్లోనూ యాక్షన్ పాత్రలతోనే సాహసాలు చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాలన్నీ వచ్చే ఏడాది వరుసగా ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.



## త్రీ రోజెస్ సిరీస్‌పై ఈషా రెబ్బా కామెంట్స్

ఈషా రెబ్బా, సత్య, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'త్రీ రోజెస్'. ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యి.. సూపర్ హిట్ అందుకున్న ఈ సిరీస్‌లో సీజన్ 2 డిసెంబర్ 12వ తేదీ నుంచి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. ఈ సందర్భంగా తాజాగా సీజన్ 2 టీజర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ ఈషా రెబ్బా మాట్లాడుతూ.. "త్రీ రోజెస్' సీజన్ 1 కంటే రెండు మూడు రెట్లు ఎక్కువ ఎంటర్‌టైన్మెంట్ ఈ సీజన్ 2లో ఉ ంటుంది. సీజన్ 1 అంత పెద్ద సక్సెస్ అవుతుందని నేను ఊహించలేదు. సీజన్ 2 స్క్రిప్ట్ చదివినప్పుడే ఇది అంతకంటే పెద్ద హిట్ అవుతుందని నమ్మకం కలిగింది. షూటింగ్ చేస్తున్నప్పుడు మేమంతా ఆ ఫన్‌ను ఫీల్ అయ్యాం. నేను, హర్ష ఒక రివేంజ్ మోడ్‌లో క్యారెక్టర్స్ చేశాం. ఈ సీజన్ 2 లో చాలా వైరల్ కంటెంట్ ఉంది. మా డైరెక్టర్ కిరణ్ కొత్త దర్శకుడిలా అనిపించలేదు. కాన్ఫిడెంట్‌గా సిరీస్ చేశాడు. "త్రీ రోజెస్" సీజన్ 2 ను సినిమాగా రిలీజ్ చేయొచ్చు. అంత మంచి కంటెంట్ ఉంది. ఈ సీజన్‌లో రాశీ, సత్య చేసిన క్యారెక్టర్స్ ఫేమ్ అవుతాయి. వాళ్ల కాంబినేషన్ సీన్స్‌లోని డైలాగ్స్ వైరల్‌గా మారుతాయి. కుషిత క్యూట్‌గా, హాట్‌గా కనిపిస్తుంది. యూత్ ఆడియెన్స్ తనకు ఫ్యాన్స్ అవుతారు. ఈ సిరీస్ తర్వాత కుషిత స్టార్ అవుతుంది. ఎస్ కేఎన్ తన ప్రొడక్షన్‌లో కల్ట్ బ్లాక్ బస్టర్స్ చేశారు. ఇప్పుడు ఈ సిరీస్ తోనూ సక్సెస్ అందుకోబోతున్నారు' అని తెలిపింది.




## ప్రభాస్ 'స్పిరిట్' మొదలైంది..

హైదరాబాద్: ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రకటించిన చిత్రం 'స్పిరిట్'. ఎప్పటి నుంచో ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ ప్రాజెక్టు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఆదివారం మొదలైంది. ప్రారంభోత్సవానికి ప్రముఖ నటుడు చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సినిమాని ఎప్పుడో అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. సెట్స్‌పైకి వెళ్లడం ఆలస్యమవుతూ వచ్చింది. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రభాస్ పోలీసు అధికారిగా కనిపించనున్నారు. ప్రకాశ్ రాజ్, వివేక్ ఒబెరాయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని భారతీయ భాషలతోపాటు జపనీస్, కొరియన్, మాండరిన్‌లో విడుదల చేయనున్నారు. విజువల్స్ లేకుండా కేవలం ఆడియోతో క్రియేట్ చేసిన 'స్పిరిట్' టీజర్ సినిమాపై మరిన్ని అంచనాలు పెంచింది. టి- సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ బ్యానర్లలో ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడు.

## ఆ సీన్స్ చేస్తున్నప్పుడు చెమటలు కారుతూనే ఉంటాయి

### గిరిజా ఓక్

సోషల్ మీడియాలో ఎప్పుడూ ఎవరు ట్రెండ్ అవుతారో ఎవరూ ఊహించలేరు. కొంతమంది సినీ తారలు అనుకోని విధంగా అతి తక్కువ సమయంలోనే వారికే తెలియకుండా ఫేమస్ అయిపోతుంటారు. అలా అయిన వారిలో మరాఠీ ముద్దుగుమ్మ గిరిజా ఓక్ కూడా ఒకరు. ఒక్క ఇంటర్వ్యూతో సోషల్ మీడియాలో క్రేజీ బ్యూటీగా మారి ట్రెండ్ సెట్ చేస్తోంది. గత రెండు వారాలుగా ఎక్కడ చూసిన ఆమె ఫొటోలు, వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసే వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు సోషల్ మీడియా సంచలనంగా మారింది. నిత్యం పలు కామెంట్స్ చేస్తూ వార్తల్లో నిలుస్తోంది. తాజాగా, గిరిజ కిస్ సీన్లు చిత్రీకరించడంపై షాకింగ్ కామెంట్స్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. తెలియని వ్యక్తితో రొమాన్స్ చేయడానికి ఎలా ప్రిపేర్ అవుతారు? ముఖ్యంగా కిస్సింగ్ షాట్లు ఎలా షూట్ చేస్తారు? అని యాంకర్ అడగ్గా.. "నన్ను చాలామంది ఇదే ప్రశ్న అడిగారు. షూటింగ్ సమయంలో మొత్తం పక్రియ అంతా మెకానికల్‌గా ఉంటుంది. నిజమైన భావాలను అక్కడ ఏమాత్రం చూపించకూడదు. షూట్ సమయంలో సౌండ్‌కి ఇబ్బంది కాకూడదని ఏసీలను ఆఫ్ చేసి చేస్తారు. దీంతో ఆ సీన్స్ చేస్తున్నప్పుడు చెమటలు కారుతూనే ఉంటాయి. అయినా ఇంటిమేట్ సీన్స్ చేయడం ఆపకూడదు. అప్పుడు ఎవరో ఒకరు హెయిర్‌డ్రయర్ పెట్టి చెమట తుడుస్తుంటారు అని తెర వెనక జరిగే సీక్రెట్‌ను బయటపెట్టింది.





# తేలిపోయిన భారత బౌలర్లు..

## రెండో రోజూ దక్షిణాఫ్రికాదే జోరు

**గువాహటి:** భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టులో రెండో రోజూ దక్షిణాఫ్రికా ఆధిపత్యమే కొనసాగింది. తొలి ఇన్నింగ్స్‌లో 247/6తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆ జట్టు 489 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోరు 25తో ఆటను కొనసాగించిన ముత్తుసామి (109, 206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీ చేశాడు. తొమ్మిదో స్థానంలో వచ్చిన మార్కో యాన్సెన్ (93, 91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్స్‌లు) భారీ ఇన్నింగ్స్ ఆడాడు. కైల్ వెరినె (45, 122 బంతుల్లో) రాణించాడు. తొలి రోజు ట్రిస్టన్ స్టబ్స్ (49), తెంబా బావుమా (41), మార్క్రమ్ (38), రికెల్‌టన్ (35) పరుగులు చేశారు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 4, రవీంద్ర జడేజా, సిరాజ్, బుమ్రా రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్ఇండియా 6 ఓవర్లు మాత్రమే ఆడింది. ఆట ముగిసే సమయానికి భారత్ 9/0 స్కోరుతో నిలిచింది. యశస్వి జైస్వాల్ (7లి), కేఎల్ రాహుల్ (2) క్రీజులో ఉన్నారు. రెండో ఆటలో తొలి రెండు సెషన్లలో దక్షిణాఫ్రికా పూర్తి ఆధిపత్యం చలాయించింది. ఫస్ట్ సెషన్‌లో వికెట్ నష్టపోకుండా 69 పరుగులు చేసిన సఫారీలు.. టీ విరామ సమయానికి 316/6తో నిలిచారు. రెండో సెషన్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లు దూకుడుగా ఆడారు. కైల్ వెరినె వికెట్‌ను కోల్పోయినప్పటికీ 112 రన్స్ చేశారు. తర్వాత క్రీజులోకి వచ్చిన యాన్సెన్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. ముత్తుసామి కూడా జోరు పెంచడంతో 428/7తో సౌతాఫ్రికా లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్ మొదలయ్యాక సెంచరీ హీరో ముత్తుసామిని సిరాజ్ వెనక్కి పంపి 97 పరుగుల భాగస్వామ్యానికి (106 బంతుల్లో) తెరదించాడు. తర్వాత యాన్సెన్ మరింత దూకుడుగా ఆడాడు. జడేజా బౌలింగ్‌లో రెండు సిక్స్‌లు, సిరాజ్ బౌలింగ్‌లో ఫోర్, సిక్స్ బాదాడు. ఈ క్రమంలో హర్మర్ (5)ని బుమ్రా ఔట్ చేశాడు. సెంచరీ చేసేలా కనిపించిన యాన్సెన్‌ను కుల్‌దీప్ క్లీన్‌బౌల్డ్ చేయడంతో దక్షిణాఫ్రికా ఆలౌటైంది.



# స్మృతి మంధాన - పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా

భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. వివాహ వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి అనారోగ్యానికి గురయ్యారు. వెంటనే ఆయన్ను సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో పెళ్లిని వాయిదా వేస్తున్నట్టు మంధాన తెలిపినట్లు ఆమె మేనేజర్ ప్రకటించారు. వాస్తవానికి ఇవాళ (నవంబర్ 23) వివాహం జరగాల్సి ఉంది. 'ఇవాళ ఉదయం నుంచి మంధాన తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనను సాంగ్లీలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తనకు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని మంధాన స్పష్టంగా చెప్పింది. అందుకే పెళ్లిని నిరవధికగా వాయిదా వేయాలని నిర్ణయం తీసుకుంది' అని మంధాన మేనేజర్ తుహిన్ మిశ్రా పేర్కొన్నారు. కొన్ని రోజుల కిందటే మంధాన వివాహ వేడుకలు మొదలయ్యాయి. మెహందీ, హల్దీ, సంగీత్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భారత మహిళా క్రికెటర్లు జెమీమా రోడ్రిగ్స్, రాధా యాదవ్, షెఫాలీ వర్మ, అరుంధతి రెడ్డి, రిచా ఘోష్ పాల్గొని సందడి చేశారు.

# వన్డే సిరీస్‌కూ గిల్ దూరం

## కెప్టెన్‌గా కేఎల్ రాహుల్




భారత్, సౌతాఫ్రికా మధ్య ప్రస్తుతం జరుగుతున్న రెండు టెస్టుల సిరీస్ నవంబర్ 26న ముగియనుంది. నవంబర్ 30 నుంచి ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్‌ల కోసం భారత సెలక్టర్లు జట్టును ప్రకటించారు. సఫారీలతో తొలి టెస్టులో మెడ నొప్పి కారణంగా మైదానాన్ని వీడిన శుభ్‌మన్ గిల్ కు విశ్రాంతి ఇచ్చారు. అతడి స్థానంలో కేఎల్ రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించారు. దక్షిణాఫ్రికా-ఎతో మూడు అనధికార వన్డేల సిరీస్‌లో రాణించిన రుతురాజ్ గైక్వాడ్‌ను జట్టులోకి తీసుకున్నారు. అక్షర్ పటేల్‌ను తప్పించి రవీంద్ర జడేజాకు చోటు కల్పించారు. రిషభ్ పంత్‌ని కూడా జట్టులోకి తీసుకున్నారు. పేసర్లు సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి విశ్రాంతి ఇచ్చారు. సంజు శాంసన్‌కు సెలక్టర్లు మొండిచేయి చూపారు. గత నెల చివరలో ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో క్యాచ్ అందుకునే క్రమంలో శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతను ఈ సిరీస్‌కు అందుబాటులో లేడు. ఈ క్రమంలో తిలక్ వర్మకు అవకాశం దక్కింది.

**సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు భారత జట్టు:**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్, వికెట్‌కీపర్), రిషబ్ పంత్ (వికెట్‌కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్.

# శ్రేయస్‌ను ఐపీఎల్‌లోనే చూస్తామేమో!



ముంబయి: టీమ్ఇండియా వన్డే వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గాయం నుంచి కోలుకోవడానికి అనుకున్న దాని కంటే ఎక్కువ సమయమే పట్టనుంది. అతను ఇంకో రెండు నెలల తర్వాత కానీ మైదానంలోకి రాలేడట. ఈ నెల 16న ఆస్ట్రేలియాతో రెండో వన్డే సందర్భంగా క్యాచ్ పట్టే ప్రయత్నంలో డైవ్ చేయగా.. అతడి కడుపులో తీవ్ర గాయమైన సంగతి తెలిసిందే. సిడ్నీలోని ఓ ఆసుపత్రిలో రెండు రోజులు ఐసీయూలో ఉండి చికిత్స చేయించుకున్న అతను.. అక్కడి నుంచి డిశ్చార్జి అయి స్వదేశానాకి వచ్చాడు. లోపల గాయం పూర్తిగా మాని, శ్రేయస్ మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించడానికి రెండు నెలలకు పైగానే సమయం పడుతుందట. జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు కూడా అతను అందుబాటులోకి రాడట. ఫిట్‌నెస్ సాధించినా మ్యాచ్ ప్రాక్టీస్ ఉండదు కాబట్టి ఫిబ్రవరి–మార్చి నెలల్లో జరిగే టీ20 ప్రపంచకప్ ఎంపికకు శ్రేయస్ పేరును సెలక్టర్లు పరిగణనలోకి తీసుకోవడం కష్టమే. బహుశా మళ్లీ ఐపీఎల్‌లోనే అతణ్ని మైదానంలో చూస్తామేమో!

PUBLISHED AND OWNED BY **DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS** 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083.,**EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132**, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com